# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal


సంపుటి: 19 సంచిక: 34 గుంటూరు, 5-12-2025 , శుక్రవారం పేజీలు: 8 వెల: 1.00

## సీఎం చంద్రబాబు ను ఆశ్రయించిన భవానిపురం బాధితులు

తాడేపల్లిభవానిపురం బాధితులు సీఎం చంద్రబాబును కలవడానికి వచ్చారు. ఉండవల్లి లోని సీఎం నివాసం వద్దకు భవానిపురం 42 ప్లాట్ల బాధితులు చేరుకున్నారు. తమ సమస్యలు సీఎం కు వివరిస్తాం అంటున్నారు. తాము ఇళ్లు లేక రోడ్డున పడ్డామంటు వాపోయారు. తమకు సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ న్యాయం చేయాలని కోరారు. మాకు ఆత్మహత్య తప్ప వేరే దారి లేదు అని కట్టు బట్టల తో రోడ్డున పడ్డాం అని తెలిపారు.

# భారత్‌కు చేరుకున్న పుతిన్..

# స్వయంగా స్వాగతం పలికిన మోదీ



రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. దిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి దిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

నేడు పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురుచూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు: సీఎం



ఆదిలాబాద్: ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలని.. తర్వాత అభివృద్ధే లక్ష్యం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని కేంద్రంలోని నేతలను కూడా ఆహ్వానించానన్నారు. గురువారం.. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లలో ఒక్కరోజైనా సెలవు తీసుకోలేదని.. విపక్ష నేతలను కలుపుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం సభల్లో విపక్ష ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇచ్చారా? అంటూ రేవంత్ ప్రశ్నించారు.

"ఎన్నికలయ్యాక ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించడమే లక్ష్యం. ఏడాదిలో ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తాం. ఎర్రబస్సు రావడం కష్టమనుకున్న ఆదిలాబాద్‌కు ఎయిర్‌బస్ తీసుకొస్తున్నాం. అత్యంత వెనకబడిన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా. ఆదిలాబాద్‌కు నీళ్ల కోసం ప్రాణహిత?- చేవెళ్ల ప్రాజెక్టు పనులను వైఎస్ ప్రారంభించారు. అత్యంత వెనుకబడిన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా" అని రేవంత్ పేర్కొన్నారు.

"జిల్లా అభివృద్ధికి రెండు నెలల్లో ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తాం. మళ్లీ తొందరలోనే ఆదిలాబాద్ వచ్చి సమీక్ష చేస్తాను. ఇంద్రవెల్లిలో యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నా. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని కొనసాగిస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం ఇచ్చారా?. మేం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు 61 వేల ఉద్యోగాలు ఇచ్చాం. కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. ప్రజల సొమ్ము తిన్నవారు బాగుపడరు" అంటూ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు మృతి: ఐజీ సుందర్‌రాజ్



చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపుర్-దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 9 మంది మహిళలతో సహా మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. బీజాపూర్‌లో డీఐజీ కమలోచన్ కశ్యప్, ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్‌తో కలిసి ఎన్‌కౌంటర్ వివరాలను గురువారం వెల్లడించారు.

ఎన్‌కౌంటర్ నుంచి ప్రాణాలతో బయటపడిన మావోయిస్టులు త్వరగా లొంగిపోతే మంచిదని, లేకుంటే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. కాల్పుల్లో మృతి చెందిన వారిపై రూ.1.3 కోట్ల రివార్డు ఉందని చెప్పారు. మృతుల్లో మావోయిస్టు పీఎల్జీ రెండో బెటాలియన్ కమాండర్ వెల్ల మోడియంతో పాటు కంపెనీ నెంబర్ 2, 7లకు చెందిన కీలక మావోయిస్టులు.. రైను ఓఎం, సన్ను అవలం, నందా మీడియం, లాలు, రాజు పూణెం, రమేష్ కవాసి, లక్ష్మీ తాటి, బండి, మద్వి, సుకీ లేఖం, సోమ్డి కుంజం, చందు కుర్మం, మాసే, రీనా మార్కం, సోనీ మద్వి, సంగీత పద్దంగా గుర్తించామన్నారు. మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. బస్తర్ పరిధిలో గత 19 నెలల్లో వివిధ ఎన్‌కౌంటర్లలో 469 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఐజీ వివరించారు. మావోయిస్టులు లొంగిపోకుంటే భద్రతా దళాలను ఎదురుకోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.




# పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

అమరావతి, డిసెంబరు 4 ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పరకామణి చోరీ కేసుపై ఇవాళ(గురువారం) విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈ కేసుపై వాదనలు జరిగాయి. అనంతరం ఈ కేసుపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సింగిల్ జడ్జ్ ఉత్తర్వుల్లో తప్పు ఏముందని ప్రశ్నించింది. అది ప్రాథమిక అభిప్రాయం మాత్రమేనని పేర్కొంది. లోక్ అదాలత్ ఉత్తర్వుల చట్టబద్ధతను తేల్చే అర్హతను ధర్మాసనానికి నివేదించింది. దేవాలయాల ప్రయోజనాలను కాపాడే విషయంలో మొదటి సంరక్షకులు న్యాయస్థానాలేనని వ్యాఖ్యానించింది హైకోర్టు.

పరకామణి చోరీ కేసులో రవి కుమార్ అప్పీల్‌పై విచారణ ఈ నెల 11వ తేదీకు వాయిదా వేసింది. ఈకేసును లోక్ అదాలత్ వద్ద రాజీ చేసుకోవడం చిన్న విషయం కాదని నిందితుడి రవి కుమార్‌తో అప్పటి ఏవీఎస్వో సతీశ్ కుమార్ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ చేసుకునే అవకాశం లేదని మాత్రమే సింగిల్ జడ్జ్ పేర్కొన్నారని గుర్తుచేసింది ధర్మాసనం. ఈ క్రమంలో సింగిల్ జడ్జ్ ఉత్తర్వులపై డివిజనల్ బెంచ్‌ను ఆశ్రయించారు రవికుమార్.

# అమరావతి పనులపై జగన్‌కు అవగాహన లేదు..

# మంత్రి నారాయణ ఫైర్

అమరావతి, డిసెంబరు 4 : సీఆర్డీఏ 55వ అథారిటీ సమావేశం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఇవాళ(గురువారం) ఏపీ సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారాయణ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారని వివరించారు. జ్యుడిషియల్ అకాడమీకి రూ.163కోట్లతో పరిపాలనా అనుమతులకు ఆమోదం తెలిపామని వివరించారు మంత్రి నారాయణ.

సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ. 532కోట్ల మేర ఆమోదం తెలిపామని అన్నారు. జనవరికల్లా సీడ్ యాక్సిస్ రహదారిని



మంగళగిరి రోడ్డుకు కలుపుతామని వివరించారు. జాతీయ రహదారికి కలిపే ప్రక్రియా వేగంగా సాగుతోందన్నారు. మధ్యలో స్టీల్ వంతెనల ఏర్పాటు ద్వారా సీడ్ యాక్సిస్ రహదారి మంగళగిరి, జాతీయ రహదారికి అనుసంధానం కానుందని తెలిపారు. రెండోదశ భూ సమీకరణపై సీఎం వద్ద చర్చ జరిగిందని అన్నారు. తొలి దశ రైతులకు ఇచ్చిన ప్యాకేజీనే రెండో దశ రైతులకూ వర్తిస్తోందని స్పష్టం చేశారు. క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపుపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు మంత్రి నారాయణ.రాజధానిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అవగాహన లేదని.. ఇక్కడకు వచ్చి చూస్తే ఆ పనులు కనిపిస్తాయని చెప్పుకొచ్చారు. అవగాహన లేకుండా అమరావతి గురించి తమ ప్రభుత్వాన్ని జగన్ విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు.

# ఫైబర్ నెట్ కేసులో మరో కీలక పరిణామం



విజయవాడ, డిసెంబరు 4ఫైబర్ నెట్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మదుసూధన్ రెడ్డి ఫిర్యాదును వెనక్కు తీసుకున్నారు. అయితే ఈ కేసును మూసి వేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఈ విషయంపై ఏసీబీ కోర్టులో ఫైబర్ నెట్ చైర్మన్‌గా పని చేసిన వైసీపీ నేత గౌతం రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. తాను అక్రమాలను గుర్తించి విచారణ చేయాలని ఎండీ మధుసూదన్‌కి లేఖ రాసినట్లుగా పిటిషన్‌లో పేర్కొన్నారు గౌతం రెడ్డి. తాను రాసిన లేఖపై కేసు నమోదైందని.. ఈ కేసు క్లోజ్ చేస్తున్నట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో ప్రొటెక్షన్ క్లోజర్ పిటిషన్ వేశారు గౌతం రెడ్డి. కేసు మూసిచేసే ముందు తన వాదనలు వినాలని పిటీషన్‌లో పేర్కొన్నారు గౌతం రెడ్డి. రేపు(శుక్రవారం) ఏసీబీ కోర్టులో ఈ కేసు విచారణకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# విశాఖ సమ్మిట్‌తో 50 వేల ఉద్యోగాల అవకాశాలు: మంత్రి కందుల దుర్గేష్

అమరావతి, డిసెంబరు 4 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం ఇవాళ(గురువారం) ఏపీ సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి కందుల దుర్గేశ్ (వివరించారు. సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో కూడా భారీగా ఎంవోయూలు జరిగాయని గుర్తుచేశారు. పెద్దఎత్తున వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ఈ 18 నెలల్లో ఇచ్చామని తెలిపారు మంత్రి కందుల దుర్గేశ్.

రూ.20,440 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని అన్నారు. 26 సంస్థలు తమ యూనిట్ల ఏర్పాటుకు అంగీకరించాయని వివరించారు. విశాఖ సమ్మిట్ ద్వారా 50వేల ఉద్యోగాలు వస్తాయని భావించామని అన్నారు. తమ ప్రభుత్వం ద్వారా ఎర్లీబర్డ్ ఇన్సెంటివ్‌లు కూడా ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎంవోయూలు సరైన దిశలో అమలు చేయడానికి సీఎం, మంత్రివర్గ ఉపసంఘం, మంత్రులు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీటన్నింటిని వరల్డ్ ఎకనామిక్ ఫోరంతో ప్రెజంట్ చేయడానికి కృషి చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఇన్నిపెట్టుబడులు రావడానికి కారణం తమ ప్రభుత్వానికి పెరిగిన క్రెడిబిలిటీనే కారణమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

ఎనర్జీ సెక్టర్‌లో 40శాతం ఎంవోయూలు జరిగాయని మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. ఎంవోయూలు ఫాలోఅప్‌కు ఇవాళ(గురువారం) రివ్యూ జరిగిందని తెలిపారు. పోర్టల్‌లో ఎంవోయూలు అప్‌లోడ్ చేశామని.. ఇవీ ఏ స్థాయిలో ఉన్నాయో ఎప్పటికప్పుడు తెలిసేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్లే లోపు వీలైనన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జనవరి 18వ తేదీలోగా గ్రౌండ్ చేయడం ద్వారా రూ. 1000 కోట్ల పెట్టుబడి ఏపీకి వస్తే వారికి ఓ ఆఫీసర్ ప్రత్యేకంగా ఫాలోఅప్ అవుతారని చెప్పుకొచ్చారు మంత్రి టీజీ భరత్.



ప్రపంచం మొత్తంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేసే గూగుల్‌కు ఒక బజ్ వచ్చిందని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో తాము ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మంత్రులు, పారిశ్రామిక వేత్తలు, అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. విశాఖపట్నం సమ్మిట్‌లో 30శాతం గ్రౌండ్ అయితే ఏపీ అద్భుతాలు సాధించినట్లేనని వివరించారు. ఈ పరిశ్రమలు అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాల్సిందేనని చంద్రబాబు ఆదేశించారని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

భారతశక్తి

# సంస్కరణలా? కార్మికుల హక్కులను కత్తిరించడమా?

ప్రతి ఒక్కరూ జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని అనుకుంటారు. కానీ అందరూ అనుకున్న గమ్యాన్ని చేరుకోలేరు. అయితే ఆర్థిక అవసరాలు, కుటుంబ పరిస్థితుల కారణంగా ఒక్కోసారి చిన్న ఉద్యోగం అయినా చేయాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో ఎక్కడైనా ఉద్యోగ అవసరం ఉంటే వెంటనే అక్కడికి వెళ్లి జాబ్ కోసం అడుగుతూ ఉంటారు. అయితే మొన్నటి వరకు చిన్న ఉద్యోగం చేసే వారికి ఎలాంటి ప్రయోజనాలు లేవు. కానీ కొత్తగా లేబర్ కోడ్ అందుబాటులోకి వచ్చిన తర్వాత వీరికి అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయి. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల ముసాయిదా నిబంధనలు త్వరలోనే ప్రీ-పబ్లిష్ అవుతాయని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ బుధవారం చెప్పారు. వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడం వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభమవుతుందన్నారు.ఒక షాప్ లేదా చిన్న సంస్థలో ఉద్యోగం అంటే కేవలం పనికి తగిన జీతం ఇచ్చేవారు. ఎలాంటి ప్రయోజనాలు ఉండేవి కావు. కనీసం వారు ఉద్యోగం చేస్తున్నట్లు ఎలాంటి గుర్తింపు లేదా ఐడెంటిటీ ఉండేది కాదు. కానీ కొత్తగా వచ్చిన లేబర్ కోడ్ ప్రకారం ఏ సంస్థ అయినా ఉద్యోగిని నియమించుకుంటే ఖచ్చితంగా అపాయింట్మెంట్ లెటర్ ఇవ్వాల్సిందే. అపాయింట్మెంట్ లెటర్ లేకుండా ఎవరినీ నియమించుకోవడానికి ఆస్కారం లేదు. ఈ అపాయింట్మెంట్ లెటర్ ద్వారా ఉద్యోగికి గుర్తింపు ఉండడంతో పాటు ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ లా ఉపయోగపడుతుంది. అతను ఇక్కడ ఎన్నాళ్లపాటు చేశాడో.. దాని ఆధారంగా మరో ఉద్యోగాన్ని కూడా పొందే అవకాశం ఉంటుంది.అంతేకాకుండా అపాయింట్మెంట్ లెటర్లో ఉద్యోగికి సంబంధించిన ప్రయోజనాలు ఉంటాయి. 20 మంది ఉద్యోగులు ఉన్న చిన్న సంస్థలో ఇప్పటివరకు ఈపీఎఫ్ ఏర్పాటు చేసేవారు. కానీ ఇప్పుడు ప్రతి ఉద్యోగికి ఈపీఎఫ్ ఉండాల్సిందేనని కొత్త లేబర్ కోడ్ తెలుపుతోంది. అలాగే ఆర్గనైజ్డ్, అన్ ఆర్గనైసేడ్ సంస్థల్లో ఉన్న ఉద్యోగికి కనీస వేతనం ఇవ్వాలని తెలిపింది. గతంలో వారు నిర్ణయించుకున్న జీతం మాత్రమే ఇచ్చేవారు. కానీ ఇప్పుడు లేబర్ కోడ్ యాక్ట్ ప్రకారం గా జీతం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ జీవితంలో ఎక్కువ భాగం పిఎఫ్, గ్రాట్యుటీ కి వెళుంది. దీర్ఘకాలంలో ఇది ఉద్యోగులకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది.మొన్నటివరకు గిగ్ వర్కర్లు, ఫ్రీలాన్స్ సర్వీస్ చేసే వారికి ఎలాంటి ప్రయోజనాలు ఉండేవి కావు. కానీ ఇప్పుడు వీరికి సైతం సామాజిక భద్రతను కలిగిస్తున్నాయి. వీరికి లైఫ్ ఇన్సూరెన్స్, డిజేబులిటీ కవర్, హెల్త్ సపోర్ట్ వంటి ప్రయోజనాలు ఉండనున్నాయి. గతంలో గ్రాట్యుటీ రావాలంటే కనీసం ఐదు సంవత్సరాల పాటు ఒక సంస్థలో పనిచేయాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ఒక ఏడాది పని చేసినా కూడా గ్రాట్యుటీ లభిస్తుంది. ఇది ఉద్యోగి సంస్థ నుంచి వెళ్ళిపోయే సమయంలో ఆర్థిక అవసరాలను తీరుస్తుంది. అలాగే ఓవర్ టైం పనిచేసే వారికి అదనంగా ఆదాయం ఇవ్వాలని కూడా కొత్త లేబర్ కోడ్ తెలుపుతోంది. ఈ రకంగా అదనంగా పనిచేసిన వారి కి ప్రయోజనాలు కలగనున్నాయి.దశాబ్దాలుగా అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా దేశంలో అత్యంత ప్రభావవంతమైన ఆర్థిక సంస్కరణలను అమలు చేయనున్నట్లు భారత ప్రభుత్వం గతవారం ప్రకటించింది.దీని కారణంగా, కార్మిక నిబంధనల సంఖ్య 1,400 నుంచి దాదాపు 350కి తగ్గింది. కంపెనీలు పూరించాల్సిన ఫారమ్‌ల సంఖ్య 180 నుంచి 73కి తగ్గింది. దీంతో, వాణిజ్య నియంత్రణ భారం చాలావరకు తగ్గుతుంది.ఈ చట్టాలను 2020లోనే పార్లమెంట్ ఆమోదించింది. కానీ, ఐదేళ్ల జాప్యం, రాజకీయ చర్చల తర్వాత, ఇప్పుడు దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి.పాత కార్మిక నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయని, తయారీ రంగ మందగమనానికి అవే కారణమని నిందించిన కంపెనీలు.. ఈ సంస్కరణలను స్వాగతించాయి. ముఖ్యంగా ట్రంప్ 50 శాతం సుంకాల నేపథ్యంలో ఆర్థిక సంస్కరణలను వేగవంతం చేయాలనే ప్రభుత్వ ధోరణిలో ఇది భాగం. దేశంలో వ్యాపారాన్ని సులభతరం చేయడానికి, మరిన్ని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడానికి, జీవీసీ (గ్లోబల్ వాల్యూ చైన్)లో విలీనం కావడానికి భారత్ ఆసక్తిగా ఉందనేదానికి ఇదో ముఖ్యమైన సంకేతమని బ్రోకింగ్ హౌస్ నోమురా అభిప్రాయపడింది.మరోవైపు, కార్మిక సంఘాలు వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ కోడ్‌లను "స్వాతంత్ర్యం తర్వాత కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులను కాలరాసే దుందుడుకు చర్య"గా అభివర్ణిస్తున్నాయి.కార్మిక చట్టాలలో మార్పులు దేశవ్యాప్తంగా నిరసనలకు దారితీశాయి. బుధవారం దిల్లీలో వామపక్ష ట్రేడ్ యూనియన్ల నేతృత్వంలో జరిగిన ప్రదర్శనలో సుమారు 200?300 మంది పాల్గొన్నారు. కొత్త చట్టాలు కార్మికులకు కాదు, యజమానులకే ఉపయోగకరమని 33 ఏళ్ల ఫ్యాక్టరీ కార్మికుడు ఆకాశ్‌దీప్ సింగ్ అన్నారు.నిరసనలో పాల్గొన్న చాలామంది ఇదే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు.. కాలం చెల్లిన కార్మిక చట్టాల ఆధునీకరణకు, నిబంధనల అమలును సరళతరం చేసేందుకు, కార్మికుల హక్కుల సంరక్షణకు ఉద్దేశించినవని ప్రభుత్వం చెబుతోంది. కొత్త చట్టాలు దేశంలో పెరుగుతున్న గిగ్ వర్క్‌ఫోర్స్‌కు మొదటిసారిగా చట్టపరమైన గుర్తింపును ఇస్తాయని అంటోంది.కార్మికులకు అనుకూలమైన పలు అంశాలు: కంపెనీలు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇవ్వడం, అందరికీ ఒకేరకమైన కనీస వేతనాలు, 40 ఏళ్లు పైబడిన కార్మికులకు ఉచిత వార్షిక ఆరోగ్య పరీక్షలు, లింగ భేదం లేకుండా వేతనం వంటివి స్వాగతించదగినవి.నిబంధనల అమలు భారం తగ్గడం, మెరుగైన సామాజిక భద్రత, గిగ్ వర్కర్లనూ చేరుస్తూ "ఉద్యోగి" నిర్వచనాన్ని విస్తరించడం వంటి సంస్కరణలు దేశంలో విస్తృతమైన అసంఘటిత ఆర్థిక వ్యవస్థను సంఘటిత వ్యవస్థలోకి తెచ్చేందుకు సాయపడతాయని నిపుణులు అంటున్నారు.కొత్త కోడ్‌లు పాత చట్టాలలోని అనేక అసమానతలను పరిష్కరిస్తాయని నీతి ఆయోగ్ మాజీ చైర్మన్, ఆర్థికవేత్త అరవింద్ పనగారియా అభిప్రాయపడ్డారు."భారత కార్మిక చట్టాలను 100 శాతం అమలు చేయలేరు, వాటిలో 20 శాతం ఉల్లంఘించక తప్పని పరిస్థితులు ఉన్నాయన్నారు.కార్మికులకు సంబంధించిన ఫిర్యాదులు ఇప్పటికే లక్షల్లో పెండింగ్‌లో ఉన్నాయని, చాలామంది కార్మికులు తమ ఫిర్యాదులను నమోదు కూడా చేసుకోలేకపోతున్నారని ఆయన అన్నారు.కార్మికులు ఇప్పుడు సమ్మెకు 14 రోజుల ముందు నోటీసు ఇవ్వాలి - ఈ నిబంధన గతంలో ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమే వర్తించేది. ఇది సమష్టిగా బేరసారాలు చేసే కార్మికుల అధికారాన్ని దూరం చేస్తుందని దత్తా అభిప్రాయపడ్డారు.దేశంలోని శ్రామిక-వయస్సు జనాభాలో సగానికి పైగా శ్రామిక శక్తిలో లేరు. దాదాపు 60 శాతం మంది కార్మికులు స్వయం ఉపాధి పొందుతున్నారు. పాత చట్టాలు విఫలమయ్యాయనే విషయాన్ని ఇది స్పష్టంగా చూపుతోందని నిపుణులు అంటున్నారు.తయారీ, పెట్టుబడిపై కొత్త నిబంధనల ప్రభావం ఇప్పటికీ అస్పష్టంగానే ఉంది. కానీ స్వల్పకాలంలో, కంపెనీలు అనేక సవాళ్లను ఎదుర్కోవచ్చు."వేతనాలు, హెచ్‌ఆర్ వ్యవస్థ, సామాజిక భద్రత, నిబంధనలు అమలు వంటి విషయాల్లో సంస్థలు మార్పులకు సిద్ధం కావాలి" అని స్టాఫింగ్ ఏజెన్సీ బీడీఓ ఇండియా తెలిపింది.కార్మిక వ్యవస్థను కేంద్ర, రాష్ట్ర చట్టాలు రెండూ నియంత్రిస్తుండటంతో, కంపెనీలు కొంతకాలం రెండు సెట్ల నియమాలను పాటించాల్సి రావొచ్చని బీడీఓ ఇండియా అభిప్రాయపడింది.యూనియన్ల నుంచి కొనసాగుతున్న నిరసనలను కూడా ప్రభుత్వం ఎదుర్కోవలసి ఉంటుందని అంచనా వేసింది.

# నక్ష పథకానికి రూ.125 కోట్లు

విజయవాడ, ,(భారతశక్తి ప్రతినిధి): డిసెంబర్ 4 :

ఏపీకి కేంద్రం మరో శుభవార్త వినిపించింది. నక్ష కార్యక్రమం కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేసింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. నక్ష కార్యక్రమం అమలులో చూపిన ప్రగతికి గానూ.. రూ.125 కోట్లు కేటాయించినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. మరోవైపు నక్ష కార్యక్రమం కింద పట్టణాలు, నగరాల్లో పబ్లిక్, ప్రైవేట్ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు మంజూరు చేస్తారు. ఏపీలోని పది ప్రాంతాల్లో ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం మరో శుభవార్త అందించింది. ఏపీకి రూ. 125 కోట్లు మంజూరు చేసింది. నక్షా కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం రూ.125 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. నక్ష, శాసి కార్యక్రమాల కింద పట్టణ భూసమీకరణ వ్యవస్థ ఆధునీకరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చూపిన ప్రగతిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ రూ.125 కోట్లు నిధులు మంజూరు చేసినట్టు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పది పట్టణ స్థానిక సంస్థల్లో చూపిన పురోగతిని గుర్తించి ఈ నిధులు మంజూరు చేసినట్లు.. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు.మరోవైపు నక్ష కార్యక్రమం కింద ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీచేస్తారు. ఈ కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పది మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను కేంద్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది.ఈ ప్రాంతాల్లో 2026 మార్చి ఆఖరి నాటికి ప్రాజెక్టు పూర్తిచేసి పబ్లిక్, ప్రైవేట్ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీ చేస్తారు. అనంతరం రెండో విడతలో రాష్ట్రంలోని మరికొన్ని పట్టణాలకు ఈ ప్రాజెక్టును విస్తరిస్తారు. మరోవైపు పైలెట్ ప్రాజెక్టు కోసం ఏపీలోని అనంతపురం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కాకినాడ, ఏలూరు, కర్నూలు, తిరుపతి, మంగళగిరి-తాడేపల్లి, కుప్పం మున్సిపాలిటీని ఎంపిక చేశారు.భారత ప్రభుత్వం నగరాలు, పట్టణాల్లో భూ రికార్డులను ఆధునీకరించడానికి, రికార్డులను సమగ్రపరచడానికి ప్రారంభించిన పైలట్ కార్యక్రమం. పట్టణ ప్రణాళికను మెరుగుపరచడంతో పాటుగా.. వివాదాలను



తగ్గించేందుకు, ఖచ్చితమైన, నవీనమైన, ఉమో-ఇంటిగ్రేటెడ్ డేటాబేస్‌లను సృష్టించడం ఈ కార్యక్రమం లక్ష్యం. అలాగే భూమి సంబంధిత వివాదాలు, మోసాలను తగ్గించడానికి ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చారు.మరింత ఖచ్చితమైన రికార్డుల ద్వారా మున్సిపల్ ఆదాయ సేకరణను మెరుగుపరచడంలో సహాయపడటం కూడా ఓ ఉద్దేశం. 27 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలోని పట్టణ ప్రాంతాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సర్వే ఆఫ్ ఇండియా, ఔఎఊఎ, ఇతర సంస్థల సాంకేతిక సహకారం అందిస్తున్నాయి.

# ఆశా కిరణమేనా...

## విశాఖ నుంచి వర్క్

విజయవాడ,,(భారతశక్తి ప్రతినిధి): డిసెంబర్ 4 :

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వంగవీటి రంగా కుమార్తె ఆశా కిరణ్ ఎంట్రీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రంగా ఆశయ సాధనకు కృషి చేస్తానని.. ఇకపై ప్రజలతోనే తన ప్రయాణమని ఆమె ప్రకటించడంతో అంచనాలు ఏర్పడ్డాయి. రాజకీయాల్లోకి వస్తారా లేదా అనేదానిపై తాజాగా ఆశా కిరణ్ స్పష్టతనిచ్చారు. వచ్చే మూడేళ్ల పాటు తన సేవా కార్యక్రమాలు, పనితీరును అందరూ చూస్తారని.. ఆ తర్వాత రాధా రంగ మిత్ర మండలి పెద్దల సూచలన మేరకు రాజకీయ నిర్ణయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతానికైతే జకీయాల్లోకి రావడం లేదని, ఏ పార్టీలో చేరడం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లోకి మరో వారసురాలు ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం అయింది. ఇటీవల వంగవీటి రంగా విగ్రహానికి నివాళులు అర్పించిన తర్వాత.. ఆయన కుమార్తె ఆశా కిరణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇకపై తాను రంగా ఆశయ సాధన కోసం కృషి చేస్తానన్నారు. గత కొంత కాలంగా ప్రజా జీవితానికి దూరంగా ఉన్నానని.. ఇకపై తన పూర్తి ప్రయాణం ప్రజలతోనే ఆశా కిరణ్ చెప్పారు. ఇకపై విజయవాడ ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దీంతో ఆమె రాజకీయాల్లోకి వస్తారని జోరుగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో తన పొలిటికల్ ఎంట్రీపై ఆశా కిరణ్ క్లారిటీ ఇచ్చారు.వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా రంగనాడు' పేరుతో డిసెంబరు 26న విశాఖపట్నంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో రాధా రంగ రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగనాడు పోస్టర్‌ను రంగ ఆశా కిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆశా కిరణ్.. రాధా రంగ మిత్ర మండలి సభ్యులను చూస్తే ఒక కుటుంబాన్ని చూసినట్లుగా అనిపిస్తోందన్నారు. రంగనాడు.. కుల, మత, రాజకీయాలకు అతీతంగా జరిగుతోందన్నారు. ఇది రంగా అభిమానులు కోసం నిర్వహించే సభ అని.. అన్ని పార్టీల్లో ఉన్న రంగా అభిమానులు రావాలని పిలుపునిచ్చారు. చేయి చేయి కలుపు చేజారదు అంటూ



తన తండ్రి రంగా చెప్పేవారని.. ఇప్పుడు అదే నినాదంతో రాధారంగ మిత్ర మండలిని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తామని ఆశా కిరణ్ అన్నారుఈ సందర్భంగా తన పొలిటికల్ ఎంట్రీపై వంగవీటి ఆశా కిరణ్ క్లారిటీ ఇచ్చారు. రాజకీయ అరంగేట్రంపై ఇప్పటివరకు ఎలా నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఇక్కడికి రాధారంగ మిత్ర మండలి తరఫున పనిచేయడానికి మాత్రమే వచ్చానన్నారు. తనకు ఇప్పుడు ఏ పార్టీతో సంబంధం లేదని, చారిటీ కింద రాధారంగ మిత్ర మండలి పని చేస్తుందని తెలిపారు. తన రాజకీయ నిర్ణయం ఏమైనా ఉంటే తర్వాత చెబుతానన్నారు. అందుకే ఎటువంటి రాజకీయ ప్రకటన చేయడం లేదని.. ఏ పార్టీ లో చేరడం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ప్రజలకు తన వంతుగా సేవ చేస్తానని, రాధా రంగ మిత్ర మండలి కార్యక్రమం విస్తృతం చేస్తామని చెప్పారు. వచ్చే మూడేళ్లు తన పని తీరు, సేవా కార్యక్రమాలను అందరూ చూస్తారని.. ఆ తర్వాత రాధారంగ మిత్ర మండలి పెద్దల ఆదేశాలు, సూచనల ప్రకారం తన రాజకీయ నిర్ణయం ఉంటుందని క్లారిటీ ఇచ్చారు.తన సోదరుడు వంగవీటి రాధాకృష్ణతో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఆశా కిరణ్ తెలిపారు. అనవసరంగా తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. విశాఖలో జరిగే సభకు వంగవీటి రాధాకృష్ణను కూడా ఆహ్వానించారని చెప్పారు.

# రాజకీయాలకు రజనీ గుడ్ బై

గుంటూరు, ,(భారతశక్తి ప్రతినిధి): డిసెంబర్ 4 :

జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇచ్చేసరికి విడదల రజిని పొంగిపోయారు. జీవితాంతం రుణపడి ఉంటానని కూడా చెప్పుకొచ్చారు. అయితే జగన్ ఇప్పుడు ఆమెను నియోజకవర్గాల చుట్టూ తిప్పుతున్నారు. అయితే తిరిగి తిరిగి ఆమె ఇప్పుడు విసిగిపోతున్నారు. ఇక నియోజకవర్గం అంటూ జగన్మోహన్ రెడ్డికి చేతులెత్తి దండం పెడుతున్నారు. అదేంటి మంత్రిగా ఇచ్చేటప్పుడు రుణం తీర్చుకోలేనిది అన్నారు కదా.. అందుకే ఫలానా నియోజకవర్గానికి వెళ్లాల్సిందేనని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. దీంతో గత కొద్ది రోజులుగా విడదల రజిని కనిపించకుండా మానేశారు. మంత్రి పదవి ఇచ్చిన మాట సరే. కానీ ఈ నియోజకవర్గాల తిప్పుడు ఏంటి అని ప్రశ్నిస్తున్నారు రజిని. పార్టీ పెద్దలకు మొరపెట్టుకుంటున్నారు. ఇలా అయితే కుదరదు అని తేల్చి చెబుతున్నారు.అయితే రజిని వైఖరిలో వైసీపీ శ్రేణులు పెద్దగా మార్పు గమనించడం లేదు. ఎందుకంటే ఆమె మాట తెలుసు వారికి. సైబరాబాద్ మొక్కను సార్ నేను అంటూ చంద్రబాబును నమ్మించారు. అక్కడకు కొద్ది రోజులకే వైసీపీలోకి జంప్ చేశారు. టిడిపిలో ప్లేస్ కల్పించిన ప్రత్తిపాటి పుల్లారావుకే ఝలక్ ఇచ్చారు. పోనీ మంచి నిర్ణయమే తీసుకున్నారు. ఇలా వెళ్లారో లేదో ఎమ్మెల్యే అయ్యారు. అక్కడకు కొద్ది రోజులకే ఈ రాష్ట్రానికి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి అధికారాన్ని చలాయించారు. అయితే ఇంతటి అవకాశం కల్పించిన జగన్మోహన్ రెడ్డి ఆమెను గుంటూరుకు వెళ్ళమని ఆదేశించడమే తరువాయి వెళ్లారు. కానీ ఘోర పరాజయం ఎదురు కావడంతో తన చిలకలూరిపేటకు వచ్చేసారు.అయితే చిలకలూరిపేటలో వద్దు ఈసారి రేపల్లెకు వెళ్ళండి అంటూ రజనీకి ఆదేశాలు ఇచ్చారు జగన్. అయితే మొన్ననే గుంటూరు వెళ్లాను కదా సార్.. రేపల్లె వెళ్లలేను అంటూ సెలవిచ్చారు రజిని. అయితే జగన్మోహన్ రెడ్డి మాటకు ఎదురు చెప్పేసరికి ఆయనకు ఆగ్రహం వచ్చిందట. పోనీ ఏదైనా ఇతర పార్టీలో చేరుదాము అంటే రజనీకి ఆప్షన్ లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటే రేపల్లె వెళ్లాలి. అక్కడ ఏమంత పరిస్థితి బాగాలేదు. కక్కలేక మింగలేక రజిని సతమతమవుతున్నారు. రేపల్లె వెళ్లడం లేదు.. ఉన్న చిలకలూరిపేటలో కనిపించడం లేదు.

# ఆ మూడు లెక్కేంటీ...

**ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 86 పనులు చేపట్టనున్నారు. అమృత్ 2.0 కింద పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థలను మెరుగుపరుస్తారు. అలాగే మురుగునీటి కాలువల ఆధునికీకరణ, పచ్చదనం పెంపు వంటి అంశాలు ఉన్నాయి.**

గుంటూరు,,(భారతశక్తి ప్రతినిధి): డిసెంబర్ 4 :

అమరావతి పరిధిలోని పలు గ్రామాలు మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోకి వచ్చాయి. ఇకపై ఈ గ్రామాల్లో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనులకు కమిషనర్ ఆమోదం తప్పనిసరి. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుతో పనులు వేగవంతం అవుతాయని, ప్రజలకు మేలు జరుగుతుందని అధికారులు తెలిపారు. అమృత్ 2.0 కింద తాగునీటి సరఫరా, మురుగునీటి కాలువల ఆధునికీకరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలోని గ్రామాలు మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ కిందకు వెళ్లిపోయాయి. ఇకపై ఈ గ్రామాల్లోని ప్రజలు మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనులకు సంబంధించి అనుమతులు తీసుకోవాలి. ఈ మేరకు అధికారాలను కమిషనర్‌కు బదలాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి పరిధిలోని పెనుమాక, నవులూరు, నిడమర్రు, ఉండవల్లి గ్రామాలు మినహా అన్ని గ్రామాలు పరిధిలోకి వచ్చాయి. సీఆర్‌డీఏ కార్యనిర్వాహక కమిటీ ఈ ప్రతిపాదనను ఆమోదించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇంతకుముందు మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పలు అనుమతులకు సీఆర్‌డీఏ కమిషనర్ ఆమోదం తప్పనిసరిగా ఉండేది. ఇప్పుడు ఆ అధికారాలన్నీ కమిషనర్‌కే సంక్రమించాయి. ఈ మార్పుతో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనుల ప్రక్రియ వేగవంతం అవుతుందని భావిస్తున్నారు. ఈ అధికారాల బదలాయింపుతో స్థానిక ప్రజలకు, వ్యాపారవేత్తలకు మేలు జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇకపై కమిషనరే అన్ని అనుమతులను మంజూరు చేస్తారు. ఇది అమరావతి అభివృద్ధిలో ఒక ముఖ్యమైన ముందడుగు అని చెప్పవచ్చు.ఇకపై అమరావతి పరిధిలోని గ్రామాల ప్రజలు.. భవన నిర్మాణాలు, లే అవుట్లకు అనుమతుల్ని ఓఓఅ నుంచి తీసుకోవాల్సి ఉంటుంది. వీటితో పాటుగా సఆమోదిత లేఔట్లలో ప్లాట్ల విభజన, టీడీఆర్ బాండ్లతో అదనపు అంతస్తుల ఏర్పాటు, క్వారీలకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్‌వోసీ) జారీ, సినిమా థియేటర్లకు ఎన్‌వోసీ జారీ, పెట్రోల్ బంకులు, ఫిల్లింగ్ స్టేషన్లకు ఎన్‌వోసీతో పాటుగా మిగిలిన మినహాయింపుల కోసం వచ్చిన దరఖాస్తులు కమిషనర్‌కు పంపాల్సిందే' అంటున్నారు.మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్‌కు సంబంధించి అమృత్ 2.0 పనులు త్వరలోనే ఊపందుకోనున్నాయి. ప్రభుత్వం ఈ పనులకు సంబంధించి తాజాగా మరోసారి టెండర్లు పిలుస్తోంది. బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో బిడ్లు మొదలయ్యాయి.. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 86 పనులు చేపట్టనున్నారు. అమృత్ 2.0 కింద పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థలను మెరుగుపరుస్తారు. అలాగే మురుగునీటి కాలువల ఆధునికీకరణ, పచ్చదనం పెంపు వంటి అంశాలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ పనులు పట్టించుకోలదేనే విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో పాత ధరలతో టెండర్లు పిలిచింది.. దీంతో కాంట్రాక్టర్‌లు ఆసక్తిగా లేరు. ఈ క్రమంలో రివైజ్డ్ ధరలతో మరోసారి టెండర్లు పిలుస్తున్నారు.ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో రూ.1,038 కోట్ల విలువైన 86 అభివృద్ధి పనులకు టెండర్లు ఆహ్వానించారు. ఈ పనుల్లో నీటి సరఫరా, సీవేజ్ మేనేజ్‌మెంట్, పార్కుల అభివృద్ధి వంటివి ఉన్నాయి. పన్నులు, జీఎస్టీ, సీనరేజి ఛార్జీలతో కలిపి మొత్తం వ్యయం రూ.1,595 కోట్లుగా అంచనా వేశారు. టెండర్లు దాఖలు చేయడానికి ఈ నెల 23 వరకు గడువు ఉంది. 27న ప్రైస్ బిడ్స్ తెరుస్తారు. ఈ 86 పనుల్లో 31 నీటి సరఫరాకు సంబంధించినవి. మరో 6 పనులు సీవేజ్ మేనేజ్‌మెంట్ (మురుగునీటి నిర్వహణ) కోసం కేటాయించారు. మిగిలిన 49 పనులు పచ్చదనం, పార్కుల అభివృద్ధికి ఉద్దేశించినవి.

# కాంగ్రెస్ లో చేరిన ఉటూరు బీఆర్ఎస్ నేతలు

## ప్రజాపాలనపై నమ్మకంతో పార్టీలోకి వచ్చారన్న ఎమ్మెల్యే కవ్వంపెల్లి



కరీంనగర్, డిసెంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనపై నమ్మకంతోనే బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీలోకి వస్తున్నారని మనకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. గురువారం మానకొండూర్ మండలం ఉటూరు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో సభ్యులవడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి తిరోగమన దిశగా సాగిందని, అవినీతి, అక్రమాలతో రాష్ట్ర ఖజానాకు తూట్లు పొడిచారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాలనను గాడీలో పెట్టిందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్నదన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి పర్చాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతూ పారదర్శక పాలన అందిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసేదే చెబుతుందని, చెప్పేదే చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతోపాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నదని, ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేయడమే కాకుండా రేషన్ కార్డులపై దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం సరఫరా చేస్తున్నదని ఆయన చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గూడు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కలగా మారగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను ఇస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తున్నదన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ ఎన్నికలు కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సర్పంచులుగా కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. మనోళ్లను గెలిపించుకోవడం ద్వారా ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు మంజూరు చేయించుకోవడానికి అవకాశాలుంటాయన్నారు. అంతే కాకుండా ఎమ్మెల్యేగా తన సహకారం ఎలాగూ ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్న వారిలో ఎనగందుల మల్లయ్య, బక్కయ్య, శంకర్, రాజు, కల్వల అంజయ్య, బొల్లం సంధ్య, కె.అంజయ్య, జినుక అంజయ్య, అంతడ్పుల అనిల్,సాగర్, ఎనగందుల శ్రీకాంత్, విజయ్, మహేశ్, శివనాథ్, ఆర్.నరేష్, కె.నరేష్, రాజేశ్, హన్మంతు, రమేశ్, శ్రీనివాస్, అరవింద్, శ్రీనివాస్, చందు, సంపత్, వెంకటేష్ అంజి, రంగయ్య, రాజేందర్, వంశీ, దాసరి ఆదిత్య, కె.నర్సింహారెడ్డి, చంద్రయ్య, మరుఖు. నీరటి సంపత్, రామడుగు రమేశ్, పుట్ట తిరుపతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఊటూరు గ్రామశాఖ అధ్యక్షుడు బొంగోని సునిల్ గౌడ్, పార్టీ నాయకులు గోపు శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ అభ్యర్థి వెలిశెట్టి కళ్యాణి-కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బద్దిపల్లి, బహదూర్ఖాన్ పేట స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థులు

కరీంనగర్, డిసెంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి



వెలిచాల రాజేందర్ రావు స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం కొత్తపల్లి మండలం బద్దిపల్లి, కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ ఖాన్ పేట గ్రామాలకు చెందిన నాయకులు, స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి తాండ్ర రాజశేఖర్, గుర్రం తిరుపతి రెడ్డిల ఆధ్వర్యంలో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో యువతీ యువకులు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను సర్పంచులుగా గెలిపించేందుకు కష్టపడి పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో యువత ముందుండి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తద్వారా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో కీలకంగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో పార్టీలో చేరిన తాండ్ర రాజశేఖర్ తో పాటు యువకులకు, గుర్రం తిరుపతి రెడ్డిలకు రాజేంద్రరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పల్లెలు అభివృద్ధి చెందుతేనే జిల్లా, రాష్ట్రాలు అభివృద్ధి చెందుతుందని రాజేందర్ రావు పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధిని అడ్డుకునే వారిని ఎన్నికల్లో ఓడించాలనీ, అభివృద్ధిని ఆకాంక్షించి పనిచేసే వారిని గెలిపించాలని సూచించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు సర్పంచులుగా ఎన్నికైతే ఆయా గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తాండ్ర రాజశేఖర్, గుర్రం తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో వెలిచాల రాజేంద్రరావు ఆధ్వర్యంలో చేరామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాజేంద్ర రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్జీఎఫ్ జాతీయస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు అల్ఫోర్స్ ఇ-టెక్నో: చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, డిసెంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

క్రీడలు విద్యార్థులకు మానసికొల్లసానికి ఉపకరిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి ఎస్జీఫ్ బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని శక్తివంతమైన క్రీడలలో బాస్కెట్బాల్ క్రీడా ఒకటని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులచే నిర్వహించిన పోటీలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన వనరులు సైతం కల్పించి దాగివున్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి బి. సిద్ధార్థ, 10వ తరగతి మరియు ముక్తహసిని 9వ తరగతి అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు సైతం ఎంపికయ్యారని చెప్పారు. జాతీయ స్థాయి పోటీలలోను విశేష ప్రతిభను ఆకాంక్షిస్తూ పుష్పగుచ్చాలను అందజేసి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# జగన్ విమాన ఖర్చుల గోల...

విశాఖపట్టణం,(భారతశక్తి ప్రతినిధి): డిసెంబర్ 4 :

ఏపీలో నేతల విమాన ప్రయాణాలు, విదేశీ పర్యటనల ఖర్చుకు సంబంధించిన రచ్చ నడుస్తోంది. ప్రైవేటు పర్యటనలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఖర్చులు చూపించారని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఈ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార కూటమిని టార్గెట్ చేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పర్యటనలు, విమాన ఖర్చులు ఇవి అంటూ సాక్షి మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. అయితే వాటికి పక్కా ఆధారాలు చూపించలేకపోతున్నారు. అయితే ఆధారాలతో తెలుగుదేశం కౌంటర్ ఇస్తుండడం మాత్రం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. సోషల్ మీడియాలో ఇదే వైరల్ అంశంగా మారింది.ప్రధానంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రి లోకేష్ పై దృష్టి పెట్టింది. గడిచిన 18 నెలల కాలంలో చాలాసార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారు లోకేష్. ఆపై తరచూ హైదరాబాద్ వెళుతూ వస్తున్నారు. ఢిల్లీ పర్యటనలకు సైతం వెళ్తున్నారు. అయితే ఈ విమాన ఖర్చులన్నింటినీ ప్రభుత్వం భరిస్తోందని సాక్షి మీడియాలో పతాక శీర్షిక కథనాలు వచ్చాయి. దీనిపై టిడిపి కూడా ఘాటుగానే స్పందించింది. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించి సోషల్ మీడియాలో పెట్టారు. గడిచిన 18 నెలల కాలంలో లోకేష్ చాలా పర్యటనలకు వెళ్లారని.. కానీ ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు అన్నది తెలుగుదేశం పార్టీ మాట. అయితే ఫ్యాక్ట్ చెక్ సైతం ఇదే విషయాన్ని చాలా సార్లు చెప్పింది. లోకేష్ విమాన ఖర్చులన్నీ ఆయనే సొంతంగా భరిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. చివరకు ప్రభుత్వంతో పాటు అధికారిక కార్యక్రమాలకు హాజరైన క్రమంలో సైతం లోకేష్ సొంత ఖర్చులను భరిస్తున్నారు.

# ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బందికి కేటాయింపు




కరీంనగర్, డిసెంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు ర్యాండమైజేషన్ విధానంలో పూర్తి చేశారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లుతో కలిసి రెండో విడత పోలింగ్ ఆఫీసర్లను, సిబ్బందిని ర్యాండమైజేషన్ విధానంలో కేటాయించారు. జిల్లాలో రెండో విడతలో చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం మండలాల్లో నిర్వహించనున్న ఎన్నికలకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం రోశయ్యకు ఘన నివాళి

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 4 :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య 4వ వర్ధంతి



దినోత్సవాన్ని సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోశయ్య అందించిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షుడు తోపాజీ అనంత కిషన్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, డిప్యూటీ ఈ ఈ ఆర్ బి రవీందర్ రెడ్డి, రాధా కిషన్, భాస్కర్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్,రవీందర్ చంద్రిక కరుణాకరన్, కన్నయ్య మనోహర్, ప్రసాద్, చంద్రశేఖర్ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన ఏకగ్రీవమైన సర్పంచ్ కేతిరి

కరీంనగర్, డిసెంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గ్రామ పంచాయతీ లు ఏకగ్రీవమైన, గెలుపొందిన సర్పంచ్ లు ప్రజలు, అధికారులు, ప్రభుత్వంతో



సమావయంతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సూచించారు. గురువారం

భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామ సర్పంచ్ గా కేతిరి లక్ష్మా రెడ్డి ఎకగ్రీవంగా ఎన్నికైనా సందర్భంగా ముల్కనూర్ లో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదము తీసుకోవడం జరిగింది.

# అయ్యప్ప మహా పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 4 :



సంగారెడ్డి ఐబీ వద్ద అయ్యప్ప స్వామి పడిపూజలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఉదయం ప్రారంభమైన పూజా కార్యక్రమాలు వేదఘోషాలతో, సంప్రదాయ మంత్రోచ్చారణల మధ్య ఘనంగా సాగాయి. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్ద్రాన్ని పెంపొందిస్తాయని చెప్పారు.ఎమ్మెల్యే నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.

# తెలంగాణ పొలిటికల్ జేఏసీ సమావేశం

## హైదరాబాద్ నేరేడ్మెట్ ఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో జరిగినది

హైదరాబాద్,డిసెంబర్ 4(భారత శక్తి ):TRS ( D%) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ నంగారా బేరి, సేవాలాల్ సేన, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం పాల్గొనడం జరిగింది. హైదరాబాదులోని మల్కాజ్గిరి పార్లమెంటునియోజకవర్గం లోని నేరేడ్మెట్ ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ పొలిటికల్ జేఏసీ ఆవిర్భావ మీటింగ్ జరిగినది.తెలంగాణ రాకముందు పరిస్థితులు ఎలా ఉన్నాయో, తెలంగాణ వచ్చిన తర్వాత కూడా పరిస్థితులు అలానే ఉన్నాయని తెలంగాణ పొలిటికల్ జేఏసీ వ్యవస్థాపకులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం రాలేదు. 25 వేల పెన్షన్ రాలేదు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పడలేదు.



తెలంగాణ ఉద్యమకారులకు విద్యా, వైద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించబడలేదు అని సమావేశానికి వచ్చిన ముఖ్య అతిథులు తెలియజేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఆదివాసీ సోదరులకు, లంబాడ సోదరులకు మధ్య వైరుధ్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ వైరుధ్యాన్ని పూర్తిస్థాయిలో తొలగించాలని అదేవిధంగా ఎస్సీ, ఎస్టి, మైనారిటీ సమస్యలపై కలిసికట్టుగా పోరాటం చేయాలని నిర్ణయించడం జరిగినది.ప్రజలేమా ఆయుధం-ప్రజల కోసమే మా పోరాటం అనే నినాదంతో ముందుకు పోవాలని నిర్ణయించడం జరిగినది.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అనేక సమస్యల మీద రాజీలేని పోరాటం చేయాలని తెలంగాణ పొలిటికల్ జేఏసీ సమావేశానికి వచ్చిన ముఖ్య అతిథులు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా బేరి రాష్ట్ర అధ్యక్షులు ధారావత్ గణేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్షత చూపితే ఎటువంటి పోరాటానికైనా సిద్ధమని తెలియజేశారు . తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలపై ఇందిరా పార్క్ వద్ద పెద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించుదామని తెలియజేశారు. తెలంగాణ పొలిటికల్ జేఏసీలో చేరుతున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ తెలంగాణ ఫోరం 7 సంవత్సరాల సుదీర్ఘకాలంగా చేసిన ప్రయత్నంగా మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారుల గూర్చి పెట్టడం జరిగిందని, పొలిటికల్ జేఏసీలో అందరితో నిర్ణయించి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఏకైక సాధనంగా తెలంగాణ పొలిటికల్ జేఏసీ ఆవిర్భవించడం శుభ పరిమాణం అని తెలియజేశారు. తెలంగాణ పొలిటికల్ జేఏసీలో చేరుతున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరొక ముఖ్య అతిథి తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య గారు పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తామని, శాంతియుతంగా సాధ్యంగాని ఎడల పోరాటాలే ఉద్యమంగా ముందుకు పోతామని తెలియజేశారు. ఐక్యమత్యంగా ముందుకు పోతే సమస్యలు పరిష్కారం అవుతాయని సోమయ్య గారు తెలియజేశారు. వారు కూడా పొలిటికల్ జేఏసీలో చేరుతున్నట్లు ప్రకటించారు.మరొక ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ బోగే పద్మ మాట్లాడుతూ, తెలంగాణ పొలిటికల్ జేఏసీ బలంగా ముందుకు పోతే మాకు చేరడానికి ఎటువంటి సమస్య లేదని, పోరాటాలే శరణ్యంగా ముందుకు పోవాలని, తెలంగాణ ఉద్యమకారుల కోసం రాజలేని పోరాటం చేస్తామని తెలియజేశారు. వారు కూడా తెలంగాణ పొలిటికల్ జేఏసీలో చేరే విషయంపై పూర్తిస్థాయిలో క్లారిటీగా ఉన్నామని, రెండు రోజుల్లో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని తెలియజేశారు.తెలంగాణ పొలిటికల్ జేఏసీలో భాగస్వాములైన రాజకీయ పార్టీ మరియు సంస్థలు

TRS (D) పార్టీ,నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక,సేవాలాల్ సేన,గిరిజన విద్యార్థి సంఘం.తెలంగాణ పొలిటికల్ జేఏసీని తెలంగాణ రాష్ట్రం మొత్తం కలిసి వచ్చే ప్రజా సంఘాలతో, రాజకీయ పార్టీలతో, కుల సంఘాలతో, బీసీ సంఘాలతో, విద్యార్థి సంఘాలతో, అధ్యాపక సంఘాలతో ముందుకు తీసుకుపోతామని నరాల సత్యనారాయణ తెలియజేశారు. అన్ని జిల్లాలలో తెలంగాణ పొలిటికల్ జేఏసీలు ఏర్పాటు చేస్తామని, త్వరలోనే కార్యాచరణను సిద్ధం చేస్తామని తెలియజేశారు.

# ఎస్సార్బీసీ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, డిసెంబర్ 04(భారత శక్తి):రబీ సీజన్లో వరి పంటలకు బదులుగా ఆరుతడి పంటలను వేసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖా మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షతన నీటిపారుదల సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, కేసీ కెనాల్ చైర్పర్సన్ రామలింగారెడ్డి తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి ఎస్ఆర్బిసి చైర్పర్సన్ కె. రాజశేఖర్ రెడ్డి, సాగునీటి సంఘాల నాయకులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రబీ పంటలకు సాగునీరు అందించే అంశంపై సుదీర్ఘంగా చర్చించిన పిదప వరి పంటలకు బదులుగా ఆరుతడి పంటలను వేసుకోవాలని సూచించారు. కేసీ కెనాల్, ఎస్సార్బీసీ, తెలుగు గంగ ఆయకట్టుల్లో ఎంతమేరకు నీరు విడుదల చేయాలి అనే అంశంపై ఇరిగేషన్ అధికారులతో సమగ్రంగా సమీక్షించామన్నారు. ఎస్సార్బీసీ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేసీ కెనాల్ పరిధిలో తుంగభద్ర ప్రాజెక్ట్ గేట్లు కొత్తగా నిర్మించడంతో తాత్కాలిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందువల్ల 0%-120, 120-%150 కిలోమీటర్ల వరకు ఈ సీజన్లో నీటివిడుదల సాధ్యం కాదని ఎమ్మెల్యేలకు సూచించారు రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ఉద్దేశమని, ఏవైనా సమస్యలు తలెత్తితే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగు గంగ ఆయకట్టు పరిధిలో మార్చి చివరి వరకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు.

తుంగభద్ర ప్రాజెక్ట్ గేట్లు చాలా సంవత్సరాల క్రితం నిర్మించడంతో పూర్తిగా దెబ్బతిన్నాయని, ఆ కారణంగా కర్ణాటక%-%ఏపీ ప్రభుత్వాల సమన్వయంతో కొత్తగా గేట్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఏ ప్రాజెక్ట్ మరమ్మత్తుల సమయంలోనైనా కొంతకాలం ఇబ్బందులు తలెత్తడం సహజమని, ఈ పరిస్థితిని రైతు సంఘాల నాయకులు అర్థం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరింత పెద్ద సమస్యలు రాకుండా ఉండేందుకు తుంగభద్ర బోర్డు అత్యవసరంగా మరమ్మతులు చేపట్టాల్సి వచ్చిందని మంత్రి చెప్పారు. ఇలాంటి సందర్భాల్లో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై పూర్తి సహకారం అందిస్తున్నదని తెలిపారు. రివర్స్ పంపింగ్ వంటి ప్రత్యామ్నాయ పద్ధతులపై ప్రభుత్వం పరిశీలన చేస్తుందని, ఈ మేరకు ఉన్నతస్థాయిలో చర్చిస్తామని మంత్రులు పేర్కొన్నారు. రైతు ప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్నీ వినియోగిస్తామని స్పష్టం చేశారు. గతంలో రైతులకు నీటి సంఘాల సమావేశాలకు ఆహ్వానం ఇచ్చే పరిస్థితి కూడా లేకపోయినా, నేడు ప్రభుత్వమే రైతులను ఆహ్వానించి వారి సూచనలు స్వీకరిస్తున్నదని తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న సిద్ధాంతంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రులు స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నదని, వారికి గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా పరిధిలో ఖరీఫ్ సీజన్లో నీటిపారుదల, ఆరుతడి పంటల ప్రణాళిక ప్రకారం ఆయకట్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్ (ఎస్సార్బీసీ) ద్వారా రబీ పంటలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు విడుదల చేసే నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. తెలుగు గంగ ప్రాజెక్ట్ పరిధిలో మార్చి 31 వరకు సాగునీరు అందించే వీలున్నదని, ఇప్పటికే శ్రీశైలం మండలంలోని వెలుగోడు, బండి ఆత్మకూరు మండలాల్లో వరి సాగు ప్రారంభమైనప్పటికీ, దిగువనున్న ఆళ్లగడ్డ నియోజకవర్గానికి వరి సాగునీరు ఇవ్వడం సమస్యగా ఉన్న కారణంగా ఆరుతడి పంటలకు మాత్రమే నీరు అందిస్తున్నట్లు తెలిపారు. కేసీ కెనాల్ పరిధిలో తుంగభద్ర డ్యామ్ గేట్ల మార్పు పనుల కారణంగా 0 నుండి 150 కిలోమీటర్ల మధ్య ఉన్న 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడం కష్టసాధ్యమైందని, ఈ విషయాన్ని ప్రజాప్రతినిధుల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అలాగే 0%-%120 కి.మీ పరిధిలోని మల్యాల, ముచ్చుమర్రిలకు రివర్స్ పంపింగ్ ద్వారా నీరు అందించే అవకాశమూ చాలా తగ్గిపోయిందని, ఈ పరిస్థితుల్లో రైతులు పంటలు వేస్తే నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులకు ముందుగానే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.150 నుండి 305 కిలోమీటర్ల వరకూ మిగిలిన ఆయకట్టుకు అందుబాటులో ఉన్న నీటి మేరకు మార్చి 31 వరకు ఆరుతడి పంటలకు మాత్రమే నీరు అందించనున్నట్లు చెప్పారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ప్రజాప్రతినిధులు, నీటి సంఘాల నాయకులు, రైతులు సహకరించాలని ఆమె కోరారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్ భారీగా వర్షాలు పడి రిజర్వాయర్లు నిండినప్పటికీ రబీ పంటలకు నీళ్లు ఇవ్వలేకపోతున్నామన్నారు. తెలుగు గంగా, కెసి కాలువల ద్వారా స్థిరీకరించిన ఆయకట్టుకు డిస్ట్రిబ్యూటరీ సిస్టం సరిగా లేకపోవడం వల్లే మీరు ఇవ్వలేకపోతున్నట్లు తెలిపారు.

ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఈ వర్షకాలంలో మంచి వర్షపాతం నమోదవడంతో రబీ కాలానికి నీరు అందుబాటులో ఉండటం రైతుల్లో ఆనందం కలిగించిందని, అందుకుగాను చివరి ఆయకట్టు వరకు నీటివిడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రస్తుతం 16 టీఎంసీలు నీరు అందుబాటులో ఉన్నాయని, అదనంగా 5 టీఎంసీలు విడుదల చేసే అవకాశం లభిస్తే చివరి ఆయకట్టు వరకు నీరు అందించవచ్చని తెలిపారు.

శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ సిద్ధాపురం చెరువు ద్వారా 23 వేల ఎకరాలకు నీరు అందించేలా చర్యలు ప్రారంభించినప్పటికీ, ప్రస్తుతం కేవలం 10 వేల ఎకరాలకే నీరు చేరుతున్నదని, మిగిలిన 13 వేల ఎకరాలకు కూడా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ ఎస్సార్బీసీ వల్ల పాణ్యం మండలం, కొండజూటూరు గ్రామాల్లో పంటలు మునిగిన రైతులను ఆదుకోవడం కోసం 88 లక్షల ప్రతిపాదనలు ప్రభుత్వం పంపించామని, అలాగే తోగరచేడు గ్రామ రైతు నష్టపరిహారం కోసం 84 లక్షల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఖరీఫ్లో తుఫాను కారణంగా రైతులు భారీగా నష్టపోయారని, అందువల్ల ఏప్రిల్ 15 వరకు సాగునీరు ఇవ్వాలని ఆమె కోరారు. నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ కేసీ కాలువ క్రింద ఉన్న రైతులకు నీరు ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు.

# జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా గీతం అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి




సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 4 :

హైదరాబాదులోని గీతం!స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా పాల్గొని, తన నైపుణ్యాలను ఇతరులతో పంచుకుంటున్నట్టు విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భువనేశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఈనెల 1-2 తేదీలలో డేటా ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ టెక్నాలజీపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆమె విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. అందులో ఆమె ఐవోటీ, సెన్సార్ టెక్నాలజీలపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేయడమే గాక, అత్యాధునిక దృక్పథాలు, వాస్తవ ప్రపంచ వినియోగాలను పరిచయం చేసినట్టు పేర్కొన్నారు. ఇది ఆయా ప్రతినిధుల ప్రశంసలను అందుకోవడమే గాక, విశిష్ట అతిథులు కేఐఐటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ గణపతి పాండా, బీసీయూటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఎ.రత్, ఎస్ఓఏ విశ్వవిద్యాలయ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ పి.కె.పాత్ర, ఐఎంఐటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ దేబీప్రసాద్ దాస్ వంటి ప్రముఖులు ఆమెను సత్కరించినట్టు తెలియజేశారు.దీనికి ముందు, ఇండోర్ లోని శ్రీ వైష్ణవి విద్యాపీఠ్ విశ్వవిద్యాలయ సహకారంతో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఏఐయూ)లోని విద్యా, పరిపాలనాభివృద్ధి కేంద్రం (ఏఏడీసీ) నిర్వహించిన అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ)లో కూడా ప్రొఫెసర్ పర్వేకర్ విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. పరిశోధనను సాధికారపరచడం: ప్రభావవంతమైన పరిశోధన అభివృద్ధికి సాధనాలు, సాంకేతికలు అనే ఇతివృత్తంతో ఈ ఎఫ్ డీపీ సాగిందన్నారు. పరిశోధన నీతి, కాపీరైట్ సాధనాలు, ఉత్తమ పద్ధతులపై ప్రభావవంతమైన సెషన్ ను పర్వేకర్ నిర్వహించి, విద్యా పరిశోధనలో సమగ్రత, నాణ్యత యొక్క ప్రాముఖ్యతను వివరించినట్టు తెలియజేశారు.విశ్వవిద్యాలయం తరఫున పలు వేదికలలో ప్రొఫెసర్ పర్వేకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు పలువురు గీతం ఉన్నతాధికారులు హర్షం వెలిబుచ్చారు.

## భూ నిర్వాసితులపై చిన్న చూపు చూస్తున్న సింగరేణి యాజమాన్యం.

జయశంకర్ భూపాలపల్లి,(భారత శక్తి) డిసెంబర్ 04:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఫకీర్ గడ్డ ఆకుదారి వాడా ప్రజలను గత 2007 సంవత్సరాల నుంచి నష్టపరిహారం కల్పించాలని సింగరేణి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో పాటు గ్రామాన్ని మొత్తం తరలిస్తామని చెప్పి మాయ మాటలతో



మభ్యపెడుతూ కాలం గడుపుతున్న సింగరేణి యాజమాన్యం మేము ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన పైకి పంపించి రిప్లై ఇస్తామనడం సింగరేణి కంపెనీ చైర్మెన్ ను కల్పిస్తామని హామీ ఇవ్వడం. కలిపియ్యకపోవడం భూ నిర్వాసితులు సింగరేణి జిఎం ఆఫీస్ కి ఏదైనా పనిమీద వెళ్తే కనీసం కల్వకుంట జులుంప్రదర్శిస్తూ భూ నిర్వాసితులను అవహేళన చేస్తూ పట్టించుకోకుండా ఉంటున్న సింగరేణి యాజమాన్యం దీనిపైన చైర్మన్ గారు డైరెక్టర్ గారు తక్షణమే చర్యలు తీసుకొని ఆరెండర్ ప్యాకేజ్ తో పాటు వెంటనే గ్రామాన్ని తరలించాలి. లేనియెడల ఈ నెలలో మేము క్వారీతో పాటు పోయే దారిని కూడా దిగ్బంధం చేస్తామని హెచ్చరిస్తున్నాము ఇట్లు భూ నిర్వాసితులు ఆకుదారవాడ పక్కిరిగడ్డ ప్రజలు హెచ్చరిస్తున్నారు పెద్ద ఎత్తున ఈ 15 రోజులలో క్వారీని కూడా ఆపడం జరుగుతుంది. భూపాలపల్లి జిల్లాలో ఎలక్షన్ కోడ్ అమరులో ఉందని మాయ మాటలు చెప్పుకుంటూ అధికారులు మాట దాటివేసే ప్రయత్నం చేస్తున్నారు. చైర్మన్ గారిని కల్పించి అతి త్వరలో మాకు నష్ట పరిహారం అందించకపోతే ఈ డిసెంబర్ నెలలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని భూ నిర్వాసిల అధ్యక్షుడు బుర్ర మనోజ్ గౌడ్. సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాల చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, భూనిర్వాసితుల కమిటీ బుర్ర రాజయ్య గౌడ్, బుర్ర సాయి కిషోర్, ఆముదాల రమేష్, పైడి, పోలో రాజ్ కుమార్, ఆకుదారివాడ,పకీరుగడ్డ గ్రామ ప్రజలు, నాయకులు, తదితరులుపాల్గొన్నారు.

# ఉపసంహరణలో ఎలాంటి ఒత్తిడి చేయకూడదు: కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

సూర్యాపేట (భారతశక్తి జిల్లా ప్రతినిధి) డిసెంబర్ 4:అభ్యర్థులను నామినేషన్ ఉపసంహరణలో ఎలాంటి ఒత్తిడికి, ప్రలోభాలకు గురి చేయరాదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.కలెక్టరేట్ కార్యాలయం లోని వి సి హాల్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత కింద నిర్వహించనున్న 8 మండలాల్లోని గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి నేటితో ఉపసంహరణ పూర్తి అవుతుందని పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించాలని సూచించారు.సర్వీస్ ఓటర్లకు,ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులకు, సపోర్టింగ్ స్టాప్ కు, ఎన్నికలలో ఉపయోగించే వాహన డ్రైవర్లకు ఫారం 14 ద్వారా పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాలని,వారి ఓటు ఉన్న సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ పంపిణి ప్రక్రియ సాఫీగా,పారదర్శకంగా నిర్వహించాలని,ప్రతిరోజు ఉదయం స్ట్రాంగ్ రూమ్ నుండి పోస్టల్ బ్యాలెట్ బాక్సులను పోలీస్ స్ట్రాంగ్ రూమ్ నుండి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ కు పోలీస్ బందోబస్త్ తో తీసుకెళ్లాలని అక్కడ గ్రామపంచాయతీల వారీగా బ్యాలెట్ బాక్స్ లను ఏర్పాటు చేసి అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని మరలా సాయంత్రం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ కి పోలీస్ ఎస్కార్ట్ తో తరలించి భద్ర పర్చలని సూచించారు. ఈ ప్రక్రియను మొత్తం వీడియో రికార్డ్ చేయాలని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఎలా ఉపయోగించాలో ఎంపీడీవో కార్యాలయంలోని ఫెసిలిటేషన్ సెంటర్ నందు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు.మొదటి దశ లో జరిగే గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు నామినేషన్ల ఉపసంహరణ నేటి తో పూర్తవ్వడంతో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించాలని పోటీ చేసే అభ్యర్థులు ఆరుగురు కంటే ఎక్కువగా ఉంటే బ్యాలెట్ పేపర్లు ప్రింట్ చేయాల్సింది కాబట్టి తగ్గిన ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

పోటీ చేసే అభ్యర్థుల జాబితా ఖరారు అయిన తర్వాత అభ్యర్థులతో ఆర్ ఓ లు సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి మార్గదర్శకాలు, ఎన్నికల ఖర్చుల నిర్వహణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.మొదటి విడత, రెండో విడత నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగిందని ఇలాగే అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా



కలెక్టర్ కోరారు.అంతకుముందు అవినీతి నిరోధక శాఖ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ వీడియో కాన్ఫి రెన్స్ లో ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జడ్పీ సి ఈ ఓ వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీనివాస్,డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి, తదితరులు ఈ వీడియో కాన్ఫి రెన్స్ కు హాజరైనారు.

# సీఎంకు స్థానిక ఎన్నికల నియమావళి వర్తించదా?

**-ప్రజాధనంతో విజయోత్సవాలు**
**-రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి**
**-మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

కరీంనగర్, డిసెంబర్ 4 (భారతశక్తి ప్రతినిధి):

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ ఎన్నికల నియమావళిని ధిక్కరించి ప్రజాధనంతో కాంగ్రెస్ ప్రచార విజయోత్సవాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల నియమావళి సీఎం రేవంత్ రెడ్డికి వర్తించదా అని ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించారు. గురువారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పై విధంగా స్పందించారు. ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా విజయోత్సవాలు జరుపుకోవడంలో బి ఆర్ ఎస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరం లేదని, ఎన్నికల సమయంలో నియమావళిని ధిక్కరించి సభలు నిర్వహించడం సరైంది కాదన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలోనీ ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ సభలు, సమావేశాలు, అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ఎన్నికల ప్రచారసభలు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నా, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విజయోత్సవ సభలు చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి కి సాయిలేదని ఎద్దేవా చేశారు. హుస్నాబాద్ విజయోత్సవ సభకు గ్రామీణ ప్రాంతాల్లో నుండి ప్రజలను, స్కూల్ పిల్లల్ని తరలించడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సభలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ ఎస్ పార్టీ పక్షాన ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలను నెరవేర్చి విజయోత్సవ సభలు నిర్వహించుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ స్పందించి విజయోత్సవ సభల ను నిలిపి వేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో అర్నకొండ సింగిల్ విండో చైర్మన్ తిరుమల్ రావు, గట్టుబుత్కూరు మాజీ సర్పంచ్ విజేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, నాయకులు సత్తినేని శ్రీనివాస్, నవీన్ రావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోండి



కరీంనగర్, డిసెంబర్4 (భారతశక్తి ):

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలనుబిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ గురువారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దృష్టికి తీసుకెళ్ళింది. గురువారం యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్ (రజ్జు భయ్యా), ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాధుని ప్రమోద్ కుమార్, కప్పర ప్రసాద్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం లోకభవన్ లోగవర్నర్ ను కలసి వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి అక్రిడికేషన్ల జారి ప్రక్రియలో రెండేళ్లుగా జరుగుతున్న జాప్యాన్ని యూనియన్ ప్రతినిధి బృందం గవర్నర్ దృష్టికి తీసుకువచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 219కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లలో ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియాకు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ పాలసీలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు డిజిటల్,వెబ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని కోరింది. ఆరోగ్య బీమా అమలులో అంతులేని నిర్లక్ష్యం గ్రామీణ జర్నలిస్టులకు శాపంగా పరిణమించిందని యూనియన్ నేతలు గవర్నర్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యలు ఏళ్ళ తరబడి కొలిక్కి రాకపోవడం వల్ల జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరడం లేదన్నారు. ఈ విషయంలో సత్వర నిర్ణయం తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచన చేయాలని కోరారు.హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మెట్రోలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు.అదే విధంగా జాతీయ రహదారులపై టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టులకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వెలువడుతున్న స్థానిక దినపత్రికల మనుగడ కోసం సమాచార శాఖ కార్యాలయంలో ఎన్ ప్యానల్ మెంట్ వేగవంతం చేయాలని, అర్హత గల పత్రికల ఎన్ ప్యానల్ మెంట్ పూర్తి చేస్తూ,పెరిగిన ధరలకు అనుగుణంగా వాటి రేట్ కార్డు పెంచాలని కోరారు.

# జాతీయ స్థాయి జంబూరి క్యాంపు స్కాట్స్ అండ్ గైడ్స్ లో పారమిత



కరీంనగర్, డిసెంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):పారమిత ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు స్కాట్స్ అండ్ గైడ్స్ నవంబర్ 23 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో నిర్వహించిన 19 వ జాతీయ స్థాయి జంబూరి క్యాంపులో 10 మంది స్కాట్స్ అండ్ గైడ్స్ లో పారమిత విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు.

జాతీయ స్థాయి జంబూరి క్యాంపులో భాగంగా నవంబర్ మాసంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో "వికసిత్ యువ – వికసిత్ భారత్" అనే నినాదంతో నిర్వహించిన జంబూరి క్యాంపుకు కరీంనగర్ జిల్లా నుండి 18 మంది విద్యార్థులను ఎంపిక చేయగా, పారమిత పాఠశాల నుండి 9 వ తరగతి చదువుతున్న పి. శ్రీనిక, పి. శ్రీజై 8 వ తరగతి చదువుతున్న అర్ దివిజ, పి. వర్ణిక, కె. శ్రీహిత, ఎమ్. సాన్విక, కె. కీర్తి చైతన్య, ఎమ్. తనుశ్రీ , సి.హెచ్. సమర్ధ్ , కె. రాజేష్ లు గైడ్ కెప్టెన్ రజిత ఆద్వర్యంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో జరగిన జంబూరి క్యాంపుకు ఎంపిక కావడం జరిగిందనీ చెప్పారు.

క్యాంప్ లో భాగంగా వారం రోజులపాటు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, జానపద నృత్యాలు, బి. పి. ఎక్సర్సయిజ్, క్యాంప్ క్రాఫ్ట్, రంగవల్లి, డ్రాయింగ్, శారీరక సామర్థ్య పరీక్షలు మొదలగు పోటీలలో పాల్గొన్నారు.

ఈ పోటీలలో పాల్గొని విజయాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల అధినేత డా: ఇ. ప్రసాదరావు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, వి. యు.యం ప్రసాద్, హనుమంతరావు, బాలాజి, కవిత సమన్వయ కర్త శ్రీనాథ్, గైడ్ కెప్టెన్ రజిత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను అభినందించారు.

## హత్నూర మండల తపస్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 4:

హత్నూర మండలం తపస్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడిగా కే సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా శ్రీవర్ధన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంగం నాయకులు సభ్యులు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూనియన్ తరపున అహర్నిశలు కృషి చేయాలని కోరారు.



# వీర శైవ లింగాయత్ సమాజం జిల్లా కమిటీలో నలుగురికి పదవులు

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 4 :

వీర శైవ లింగాజ్ సమాజం జిల్లా కమిటీలో నలుగురికి పదవులు వరించాయి. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింలు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గౌరవ సలహాదారుడుగా వెన్న చక్రేశ్వర్, అడివప్ప, మీడియా సలహాదారుడుగా ఉల్లిగడ్డల శివకుమార్, మీడియా అధికార ప్రతినిధిగా శరత్ బాబులను నియమించారు. తమకు జిల్లా కార్యవర్గంలో అవకాశం కల్పించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ కార్యకలాపాలు సలహాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలు అధికారిక సమాచారాన్ని సమయాన్నిసారంగా ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని జిల్లా నాయకులు సూచించారు. పదవులు పొందిన వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వీర శైవ లింగాయత్ సమాజ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యాటక, చారిత్రక వైభవాన్ని చాటేలా గండికోట ఉత్సవాలు: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, డిసెంబర్ 4 (భారత శక్తి): జిల్లా పర్యాటక, చారిత్ర, సాంస్కృతిక వైభవాన్ని దేశం నలు దిక్కులా చాటేలా.. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని అలాగే సాస్కి పథకం ద్వారా గండికోట పర్యాటక కేంద్రానికి ప్రపంచ స్థాయిలో కీర్తిని ప్రతిబింబించేలా అభివృద్ధి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.




గండికోట ఉత్సవాల ఏర్పాట్లు, సాస్కి పర్యాటక అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. గండికోట పర్యాటక క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ, ఏపిటిడిసి అధికారులు, కాంట్రాక్టు ప్రతినిధులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గండికోట పర్యాటక కేంద్రం అభివృద్ధి పథకంలో భగంగా చేపట్టే అన్ని రకాల పనులకు సంబంధించిన నిర్వహణ పనులను, మ్యాపులను, డిజైన్లను పరిశీలించి పలు సూచనలు, సలహాలను అందించారు. పనుల నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా.. అన్ని రకాల పర్యటన ప్రాజెక్టులను చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రాల్లో క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కోసం ప్రత్యేక సహకారం అందించే పథకం ద్వారా.. గండికోట పర్యాటక కేంద్రంలో సుసంపన్నమైన కోట మరియు గార్జ్ అనుభవాన్ని పర్యాటకుల సొంతం చేసే దిశగా.. జిల్లా యంత్రాంగం పర్యాటక శాఖ ద్వారా అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు.జనవరి నెల మొదటి వారంలో ప్రారంభం కానున్న గండికోట ఉత్సవాలను జిల్లా పర్యాటక, చారిత్ర, సాంస్కృతిక వైభవాన్ని దేశం నలు దిక్కులా చాటేలా.. దేశం నలుమూలలా విస్తరింపజేసేలా కొన్ని ప్రధాన్యమైన పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతోందన్నారు. ఉత్సవాలకు మునుపే పూర్తి కావాల్సిన పలు ముఖ్యమైన పనులను పరిశీలించి.. ఎంట్రన్స్, వెలివేషన్, పార్కింగ్, అమినిటీ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిటిడిసి ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ లను ఆదేశించారు. ఏపీ టూరిజం కార్పొరేషన్ తో ఏపీలో అమలు చేస్తున్న టూరిజం పాలసీలో భాగంగా పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నామన్నారు. గండికోట ప్రాంతాన్ని సాస్కి పథకం ద్వారా రూ.79 కోట్లతో అభివృద్ధి చేసి అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పర్యాటకులు బస చేసేలా స్టార్ హోటళ్లు, ఇతర ఆకర్షణీయమైన నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు. పర్యాటకులకు సంతృప్తికరమైన అనుభూతిని అందించేందుకు 10,000 %చాఖీ% విస్తీర్ణంలో టూరిస్టు ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను, 4000 %చాఖీ% విస్తీర్ణంలో రెండు అమినిటీస్, ఇన్ఫర్మేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అలాగే ఒక టెంట్ సిటీ, 1.5 కిలో మీటరు మేరా గండికోట ఫోర్టు నుండి విజిటర్స్ సెంటర్ వరకు వాకింట్ ట్రెయల్ ను నిర్మించడం జరుగుతోందన్నారు. ఈ మార్గం మొత్తం కూడా వెహికల్ ఫ్రీ జోన్ గా కేటాయించి.. ఈ మార్గానికి ఇరువైపులా పర్యాటకులు చక్కటి ఆహ్లాదకరమైన అనుభూతిని పొందేలా పలు ప్రత్యేక నిర్మాణాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టూరిస్టులను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్ తో పాటు, చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గార్జ్ పరిసరాల్లో ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ, బోటింగ్ తో పాటు కోట వద్ద లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు సందర్శించిన వారికి మంచి అనుభూతి కలిగేలా రోప్ వే, గ్లాస్ బాటమ్ వాక్ వే, లైట్ అండ్ సౌండ్ షోలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. గ్రాండ్ కాన్యన్ ను ఆకాశం నుంచి వీక్షించేందుకు హెలిరైడ్స్ సదుపాయం కూడా కల్పించే సందుపాయం కల్పించే పనులకు ప్రాజెక్టులను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కారావాన్ టూరిజం సర్వీసులు కూడా అందుబాటులోకి రానున్నాయన్నారు. అలాగే గండికోట కొట్టాలపల్లె నుండి గండికోట రిజర్వాయర్, డ్యామ్ అందాలను వీక్షించడంతో పాటు.. ఆ మార్గాన్ని కలిపే అనుకూలతలను, గండికోట గార్జ వ్యూ పాయింట్ వద్ద ఒబేరాయ్ స్టార్ హోటల్ నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించారు.జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, ఏపీ టిడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, పిఆర్ ఎస్ఈ మద్దన్న, హౌసింగ్ పిడి రాజరత్నం, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ భాస్కర్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ గోపీనాథ్, సైట్ ఇంజనీర్ విజయ్, ఆర్కిటెక్చర్ డిజైనర్లు ఇర్ఫాన్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్, దివంగత కె. రోశయ్య వర్ధంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) డిసెంబర్ 04: పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్, దివంగత కె. రోశయ్య వర్ధంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ లో డివైఎస్ఓ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు టిఎన్ జి ఓ ఎన్. వెంకట్ రెడ్డి %-% జిల్లా అధ్యక్షుడు, ఎం. చక్రధర్ %-% అసోసియేట్ అధ్యక్షుడుటిజిఓఎస్ సాయి రెడ్డి, జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు.

## సదాశివపేట భవిత సెంటర్ లో ఘనంగా వికలాంగుల దినోత్సవం

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 4:



సంగారెడ్డి జిల్లా సదాశివపేట భవిత కేంద్రం లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం ను జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బస్వరాజ్ మాట్లాడుతూ అందరితో పాటు దివ్యంగులకు కూడా సమానంగా చూడాలని పేర్కొన్నారు. వైకల్యం ఉన్న పిల్లలలో మేధా శక్తి ఉంటుందని, దానిని వెలికి తీయాలని తెలియజేసారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండల విద్యాధికారి శంకర్ జిల్లా అధ్యక్షులు బస్వరాజ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహసంపేట మండల విద్యాధికారి శంకర్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశం, వికలాంగుల ఉద్యోగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బసవరాజ్, మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మొహిసిన్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5 అంతర్జాతీయ స్వచ్ఛంధ సేవకుల దినోత్సవం

## (స్వచ్ఛంద సేవా ఉద్యమంలా సాగాలి)

మనిషికి సేవా భావం ఆత్మ సంతృప్తిని ఇస్తుంది.సమాజానికి సేవచేయాలని చాలా మంది చెపుతారు. కానికొంతమంది మాత్రమే దానిని ఆచరిస్తారు. నేడు స్వచ్ఛందంగా సేవా చేసే

వారు ప్రపంచములో ఎక్కువగానే ఉన్నారు.

ఎలాంటి ప్రతిఫలం లేకుండా లాభాన్ని ఆశించకుండా జగతిని' జాతిని కష్టాల్లో వున్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ మేము ఉన్నాము అనే భరోసా భద్రతను అందిస్తూ వారి రక్షణ కొరకు కృషి చేస్తున్న వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు.

స్వచ్ఛంద సేవకు విలువ కట్టలేం.స్వచ్ఛంద సేవకులుచేసే సేవకు విలువ కట్టలేంస్వచ్ఛంద సేవా త్యాగానికి ప్రతీక.లాభాపేక్ష లేకుండా మానవీయ కోణంలో సేవచేస్తున్న వారికోసం

వాలంటీర్ల కోసం స్వచ్ఛంద సేవా ప్రాధాన్యత పట్ల అవగాహన చైతన్యం కలిగించి ప్రపంచ శాంతి అభివృద్ధికి మద్దతుగా వాలంటీరిజాన్ని మెరుగు పర్చడం కోసం కష్టాల్లో వున్న వారికి

ఎలాంటి లాభాపేక్ష లేకుండా వారిని రక్షించేందుకు ముందుకు వస్తున్న సేవలను గుర్తించడం కోసం మానవీయత దృకృదంతో స్వచ్ఛంధ సేవలను విస్తృత పరిచి. ప్రపంచ ప్రజలను మోటివట్ చేయాలనే ఉద్ధేశం తో ఐక్యరాజ్య సమితి 5 డిసెంబర్ నాడు "అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం" (ఇంటర్ నేషనల్ వాలంటీర్స్ డే) ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో నిర్వహిస్తుంది.

స్వచ్ఛంద సేవా ఒక ఉద్యమం.

స్వచ్ఛంద సేవ ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమంగా కొనసాగించటానికి ఐరాస కృషి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా రెడ్ క్రాస్ 'స్కౌట్స్ అండ్ గైడ్స్ పలు స్వచ్ఛంధ సంస్థలు ఎన్ జి 'వో 'లు సంస్థలను ప్రోత్సహిస్తు భాగస్వాములను చేస్తూ అన్ని దేశాల్లో స్వచ్ఛంధ సంస్థల ను సమన్వయం చేస్తూ ఐ'రా'స పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

ప్రకృతి వైపరీత్యాలుబి స్వచ్ఛంద సేవ.

ప్రపంచములో అంతర్యుద్ధాలు ప్రకృతి వైపరీత్యాలు' వరదలు భూకంపాలు సంభవించినపుడు



వాలెంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమస్యల్లో చిక్కుకున్న వారిని ఆదుకుంటున్నారు.

1985 నుండి ఐ'రా'స.లక్షలాది మంది వాలంటీర్లతో స్వచ్ఛంధ సేవను అందిస్తుంది.

హెచ్ఐవి/ఎయిడ్స్ అదుపు ఎయిడ్స్ వ్యతిరేక ప్రచారం భూకంపాలు 'సునామీ 'వరదలు ప్రకృతి వైపరిత్యాలు ' యుద్ధాలు ఘర్షణలు 'కరోనా లాంటి

మహమ్మారి సమయములో స్వచ్ఛంద సేవకులు అక్కడికి చేరి బాధితులకు సేవలు అందిస్తున్నారు.

ప్రకృతి వైపరిత్యాలు' భూకంపాలు సునామీలు 'జరిగినప్పుడు బాధితులకు అండగా ఉంటూ సేవలు అందిస్తున్నారు.

ప్రపంచ వ్యాప్తంగా వాలంటీర్లు

ఐక్యరాజ్యసమితి 130 దేశాలలో 86 ఫీల్డ్ యూనిట్లలో ఐరాస వాలంటీర్స్ సంఘం ఏర్పడింది ఐరాస గుర్తించిన7700 మంది వాలంటీర్లు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఎమి జరిగిన అక్కడకు చేరి సేవలు అందిస్తున్నారు. వీరిలో 80 శాతం మంది అభివృధి చెందిన దేశాల నుండి సేవలు అందిస్తున్నారు మిగతావారు సమస్యలు ఎదుర్కుంటున్న దేశాలకు చెందిన వారు ఉన్నారు.అంతే గాకుండా2000సం" నుండి ఐ'రా'స'ఆన్లైన్ వాలంటీర్స్ విభాగం అందుబాటులో కి. వచ్చింది ఈ విభాగం ఫ్రెంచ్ స్పానిష్' ఇంగ్లీష్ 'భాషల్లో "ఆన్లైన్ సేవలు "అందించే వాలంటీర్స్ పనిచెస్తున్నారు.2014లో16.134 సందర్భాలలో వాలంటీర్లు విశేష సేవలు అందించారు.

వాలంటీర్స్ సమాజఅభివృధి

వాలంటీర్స్ స్వచ్ఛంద గా ప్రపంచ వ్యాప్తంగా సామాజిక ఆర్థిక అభివృధి కార్యక్రమాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.

ప్రపంచములో ఉన్న ప్రేదిరికం నిరక్షరాస్యత 'ఆర్థిక అసమానతలు సామాజిక అసమానతలను ఆలలిచావులు 'బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన 'లింగ వివక్ష 'ఉమెన్ ట్రాఫికింగ్ ' బానిసత్వ నిర్మూలన పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణ' ప్రకృతి వైపరిత్యాలనుండి ప్రజలను రక్షించడం . వైద్య ఆరోగ్య సేవలు అందించడం జాతీయ 'అంతర్జాతీయ ఉపద్రవాలు నుండి ప్రజలను ఆదుకోవడం 'పునరావాస సౌకర్యాల ఏర్పాటులో వాలంటీర్స్ గణనీయమైన సేవలు అందిస్తున్నారు.

ప్రభుత్వంబి ప్రజలమధ్య వారధి వాలంటీర్స్.

వాలంటీర్లు స్వచ్ఛంద సేవా ద్వారా ప్రభుత్వాలు అమలుచేస్తున్న పలు అభివృధి సంక్షేమ పథకాలలో ప్రజలను భాగస్వాములను చేసి ప్రభుత్వ పతకాల ఫలితాలు ప్రజలకు చేరవేయడంలో" వారధిగా" "సమన్వయ కర్తలు" గా పనిచేస్తూ సామాజిక ఆర్థిక మార్పుకు కృషి చేస్తున్నారు.

సమాజఅభివృద్ధిలో ప్రజలను స్వచ్ఛందంగా పాల్గొనే విధంగా మోటివెట్ చేయడం . మానవ వనరుల వికాసం నైపుణ్యాభివృద్ధి సాంకేతిక వృద్ధి 'సమాచార విస్తృణ మెరుగైన ఆరోగ్య వ్యవస్థ కొరకు స్వచ్ఛంద సేవకులు విశేష కృషి చేస్తున్నారు

ఐక్యరాజ్య సమితి మిలీనియం గోల్స్ వాలంటీర్స్ పాత్ర.

ప్రపంచాన్ని వేదిస్తున్న 8 సమస్యలను మిల్లినియమ్ డెవలప్మెంట్ గోల్స్ సాధించడంలో వాలంటీర్స్ పాత్ర గుర్తించింది.హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాప్తి అడ్డుకోవడం 'సంపూర్ణ అక్షరాస్యత సాధించడం 'ప్రాథమిక విద్య అభివృధి. మొదలగు సమస్యల పరిష్కారానికి వాలంటీర్లు చేస్తున్న కృషి అనన్య సామాన్యమైంది.

యూరప్ లో వలసలు' పేదరికం మౌలిక వసతుల కొరత. వున్న ప్రాంతాల్లో వాలంటీర్స్ సేవలు ఎంతో అవసరం వాలెంటరుగా పనిచేస్తూ ఎంతో మ%శీ%దికి స్ఫూర్తి కలిగించడం సమాజ సేవలో ఇతరులను భాగస్వాములను చేయడం ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ స్వచ్ఛంధ సేవా దినోత్సవం లక్ష్యం" గ్లోబల్ ఆఫ్ లాస్ గివ్ వలంటీర్స్ ఏ హ్యాండ్"అందుకే స్వచ్ఛంధ సేవకు చేయూత నిద్దాం .బాధితులకు బాసటగా నిలుద్దాం. ప్రభుత్వాలు'పాటశాల కళాశాల స్థాయిలో స్వచ్ఛంధ సేవా గుణం విద్యార్థుల్లో పెంపొందించడం కోసం విద్యార్థులను సోషల్ వర్క్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో భాగస్వాములను చేసే పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టాలి.ప్రభుత్వం' పౌరసమాజం 'స్వచ్ఛంద సంస్థలు మహిళా 'యువజన సంఘాలు వ్యాపార 'వర్తక సంఘాలు స్వచ్ఛంధ సేవాను ఒక ఉద్యమంగా కొనసాగించాలి.

విశ్వమానవ సౌభ్రాతృత్వం తో మానవాభివృద్ధికై జరిగే కృషిలో స్వచ్ఛంద సేవా వాలంటీర్స్ క్రియాశీలక పాత్ర పోషించి సమాజానికి దశ దిశ నిర్దేకులుగా

నిలువాలని ఆశిద్దాం.

నేదునూరి కనకయ్య
పూర్వ అడ్వైసర్
పూర్వ ఎన్ ఎస్ ఎస్ అధికారి
ఎన్ ఎన్ ఎస్ బెస్ట్ యూనిట్
అవార్డ్ గ్రహీత (ఇందిరాగాంధీ జాతీయ అవార్డ్
పొందిన యూనిట్)అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
9440245771

# 6న సాఫ్ట్వేర్ రంగంలో విద్యార్థులకు ఉద్యోగ మేళ

కరీంనగర్, డిసెంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో హెచ్ సి ఎల్ టెక్నాలజీ నిర్వహిస్తున్న టెక్ బి ప్రోగ్రామ్ కొరకు 2024/2025/2026 న పూర్తి చేసుకున్న ఎంపీసీ,ఎంఇసీ,సీఇసీ/బైపీసీ ఒకేషనల్ కంప్యూటర్స్ విద్యార్థులకు 6 డిసెంబర్ 2025 ఉదయం 10:00 గంటలకు స్పేస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, బస్టాండు చర్చి లైన్, మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలలో ఎంపీసీ,ఎంఇసీ,సీఇసీ/ఒకేషనల్ కంప్యూటర్స్ లో 75 శాతం ఓవరాల్ గాను, 60శాతం మార్కులు మ్యాతమాటిక్స్ లో పొందిన అర్హులైన అభ్యర్థులు

తమ (1) పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు,

(2) ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్.

(3) ఆధార్ కార్డు నకలు,

(4) ఒక ఫోటో

(5) ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు.

పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్.సి. ఎల్. ప్రతినిది సెల్ఫోన్ నెంబర్ ను 6303207394/ 79818 34205 సంప్రదించాలని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఆవాల సరోజ మృతి

## నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

కరీంనగర్, డిసెంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

జిల్లా కాంగ్రెస్ పార్టీతో ఐదు దశాబ్దాలుగా అనుబంధం...20ఏళ్ల పాటు మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కొనసాగి పార్టీలో తనదైన ముద్రవేసుకున్నారు. అయితే పార్టీలో జాతీయ స్థాయికి వెళ్లిన నాయకులు, నేతలు సైతం సరక్క అని పిలుచుకునే వారు.. ఆమెనే ఆవాల సరోజ(90)బుధవారం అర్ధరాత్రి మృతిచెందారు. కాంగ్రెస్ పార్టీలో ఆవాల సరోజ మహిళా కాంగ్రెస్ పార్టీలో పలు మార్పులు తీసుకువచ్చారు. మహిళా సూపర్ బజార్ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించి ఎందరో మన్నలను పొందారు. ఆమె అకాల మరణం పార్టీకి తీరని లోటని నాయకులు బాధతప్తహృదయాలతో వెల్లడించారు..ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ నగర కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఘనంగా నివాళ్లర్పించారు. వారి వెంట నాయకులు శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కళాకారులకు సన్మానం



కరీంనగర్, డిసెంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):అఖిలభారత సివిల్ సర్వీసెస్ నాటికల పోటీలలో విద్యా వైద్యం పై అవగాహన అనే నాటికను రచించి ప్రదర్శించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొంది జాతీయస్థాయిలో ప్రదర్శనకు ఎంపిక అయినందుకు రచయిత, దర్శకుడు, ప్రభుత్వ వైద్య కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ అగస్టీన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వసంత, హెల్త్ ఎడ్యుకేటర్ రేష్మ, ఆఫీస్ సూపరిండెంట్ రుక్సానా బేగం, హెల్త్ సూపర్వైజర్ ఇందిరలను అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137 %ూ% ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా వైద్యం పై అవగాహన అనే ఈ నాటికను సామాన్యులకు అర్థమయ్యే రీతిలో బహు చక్కగా రచించి ప్రదర్శించారని ప్రశంసించారు. ఈ నాటకం రాష్ట్రస్థాయిలోనే, కాకుండా జాతీయ స్థాయిలో అవార్డును సాధించాలని, ఇలాంటి సామాజిక హిత కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, జిల్లా గవర్నర్ అచీవర్స్ స్కూల్ ప్రిన్సిపల్ చెరిమల వెంకటేశ్వర్లు, కుమారస్వామి, నాగేశ్వర్, కొంజర్ల మహేష్, పులాల శ్యామ్, విద్యాసాగర్ రెడ్డి, సుధాకర్, పండుగ నాగరాజు, అడ్వకేట్ సుద్దపల్లి ప్రసాద్, నాజియా, రేణుక అలయన్స్ క్లబ్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తాం

**-ఇటుక బట్టీల్లో పిల్లలను బడిలో చేర్పించండి**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**-గట్టుభూత్కూర్ లో ప్రత్యేక తరగతి ప్రారంభం**

కరీంనగర్, డిసెంబర్ 4(భారతశక్తి ప్రతినిధి):

జిల్లాలోని వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తామని, జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గదులను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గంగాధర మండలం గట్టుభూత్కూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వలస కార్మికుల పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తరగతి గదిని కలెక్టర్ గురువారం ప్రారంభించారు. 42 మంది వలస కార్మికుల పిల్లలని గుర్తించి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలోని చిన్నారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివిధ భాషల్లో పలుకరించి చదువు, స్వస్థలం, కుటుంబ సభ్యుల వివరాల వంటివి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల పిల్లలందరినీ గుర్తించి వారికి సమీప పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గదిలో విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది సుమారు 500 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చి చదువు చెప్పించామని అన్నారు. ఈ సంవత్సరం కూడా మరిన్ని పాఠశాలల్లో ఈ పిల్లల కోసం ప్రత్యేక తరగతి గదులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలకు వచ్చే పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం, పోషకాహారం అందిస్తామని తెలిపారు. ప్రత్యేక మెడికల్ క్యాంపు ల ద్వారా వారి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తామని అన్నారు. వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసే పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇటుక బట్టీల యజమానులతో మాట్లాడి పాఠశాల వరకు రవాణా సదుపాయం ఉండేలా చూడాలని సూచించారు.



కార్మికుల పిల్లలు వివిధ రాష్ట్రాల నుండి వస్తున్నందున వారికి ఇంగ్లీషులో బోధన చేయాలని సూచించారు. గణితం ఇంగ్లీషు సబ్జెక్టులను ముఖ్యంగా బోధించాలని విద్యా వాలంటీర్లను ఆదేశించారు. దీనివల్ల వారు భవిష్యత్తులో ఏ రాష్ట్రానికి వెళ్లినా ఉపయోగపడుతుందని అన్నారు. కార్మికుల పిల్లలకు అవసరమైన యూనిఫాం, పుస్తకాలు, నోట్ బుక్కులు వంటివి అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పూర్వ ప్రాథమిక పాఠశాల సందర్శన

విద్యాశాఖ ఆధ్వర్యంలో గట్టుబూత్కూరు మండల ప్రాథమిక పాఠశాలలోని పూర్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. పూర్వ ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న పిల్లలతో మమేకమయ్యారు. ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని, ఇందుకోసం ప్రభుత్వం నుండి వచ్చిన అన్ని ఆట వస్తువులను, పుస్తకాలను వినియోగించాలని సూచించారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రజిత, మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు తదితరులు ఉన్నారు.

# రూపకల్పన, పరంజాలపై అవగాహన

**- క్షేత్ర సందర్శనలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు**

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 4 :

నిర్మాణంలో కాంక్రీటుకు కావలసిన ఆకారాన్ని ఇవ్వడానికి ఉపయోగించే ఫార్మ్ వర్క్ (రూపకల్పన), నిర్మాణ పనులలో ఎత్తులో ఉన్న ప్రదేశాలకు చేరడానికి, పనిముట్లు కార్మికులకు ఇవ్వడానికి ఉపయోగించే పరంజాల గురించి గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు క్షేత్ర సందర్శనలో స్వీయ అనుభవాన్ని గడించారు. వాస్తవ సమయంలో ఫార్మ్ వర్క్, స్కాఫోల్డింగ్ లపై లోతైన అవగాహనను పొందారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు అమిత్ భట్టాచార్య, తపతి తపస్విత భంజా మార్గదర్శనంలో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఐదో సెమిస్టర్ విద్యార్థులకు ఈ క్షేత్ర స్థాయి సందర్శనను ఇటీవల నిర్వహించారు.ఫార్మ్ వర్క్ పద్ధతులను స్వయంగా చూడటానికి, ఇందులో ఉన్న భాగాలను అధ్యయనం చేయడంతో పాటు వాస్తవ నిర్మాణ ప్రాజెక్టులలో ఉపయోగించే పద్ధతులను అన్వేషించడానికి ఈ క్షేత్ర సందర్శన విద్యార్థులకు ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. కలప, ప్లైవుడ్, లోహంతో సహా వివిధ రకాల ఫార్మ్ వర్కులను విద్యార్థులు పరిశీలించి, నిర్దిష్ట నిర్మాణ అవసరాల ఆధారంగా వాటిని ఎలా ఎంచుకుంటారో తెలుసుకున్నారు.నిర్మాణంలో ఉన్న భవనాన్ని సందర్శించడం



ద్వారా విద్యార్థులు సిద్ధాంతం, అభ్యాసం మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించగలిగారు. లోడ్ బదిలీ విధానాలు, మద్దతు వ్యవస్థలు, నిర్మాణ క్రమం వంటి కీలకమైన అంశాలపై వారి అవగాహనను మెరుగుపరచుకున్నారు.ఈ ఆచరణాత్మక అనుభవం తరగతి గది అభ్యాసాన్ని బలోపేతం చేయడమే కాకుండా, భవన నిర్మాణ పరిశ్రమకు అవసరమైన ఖచ్చితత్వం, ప్రణాళిక, సాంకేతిక నైపుణ్యం పట్ల వారి అవగాహనను మరింత పెంచింది.

# సినిమా

## కార్తి సినిమా.. విడుదలపై మద్రాస్ హైకోర్టు స్టే



చెన్నై (ప్యారిస్): కార్తి హీరోగా తెరకెక్కిన కొత్త చిత్రం 'వా వాదియార్'. ఈ సినిమా విడుదలపై మద్రాస్ హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. ఆర్థిక లావాదేవీల విషయంలో ఈ చిత్ర నిర్మాత జ్ఞానవేల్‌రాజాతో విభేదాలు తలెత్తడంతో ఫైనాన్షియర్ అర్జున్‌లాల్ సుందర్‌దాస్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సంబంధిత పిటిషన్‌ను గురువారం విచారించిన హైకోర్టు స్టే విధించింది. 2014లో దివాలా తీసినట్లు ప్రకటించిన అర్జున్ లాల్ వద్ద స్టూడియో గ్రీన్ సినిమా నిర్మాణ సంస్థ రూ.10.35 కోట్ల రుణం తీసుకుంది. ఆ మొత్తం వడ్డీతో కలిపి ప్రస్తుతం రూ.21.78 కోట్లు అయింది. ఆ మొత్తాన్ని చెల్లించాలంటూ ఉత్తర్వులు ఇవ్వాలని, జ్ఞానవేల్‌రాజా నిర్మించిన 'వా వాదియార్' విడుదలకు మధ్యంతర స్టే విధించాలని అర్జున్‌లాల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తులు జస్టిస్ ఎస్. ఎం. సుబ్రహ్మణ్యం, జస్టిస్ కుమరప్ప ధర్మాసనం మధ్యంతర స్టే విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చి, తదుపరి విచారణను ఈ నెల 8కి తేదీకి వాయిదా వేసింది.ఈ చిత్రాన్ని దర్శకుడు నలన్ కుమారస్వామి తెరకెక్కించారు. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కార్తి పోలీసు అధికారిగా నటించారు. కృతిశెట్టి హీరోయిన్. 'అన్నగారు వస్తారు' పేరుతో ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాని తొలుత ఈ నెల 5న విడుదల చేయనున్నట్లు గతంలో ప్రకటించిన చిత్ర బృందం.. డిసెంబరు 12న రిలీజ్ చేయనున్నట్లు రెండు రోజుల క్రితం ప్రకటించడం గమనార్హం.

## 'పుష్ప2' తొక్కిసలాట ఘటనకు ఏడాది.. బన్ని వాస్ స్పందన



'పుష్ప2' విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో గాయపడిన చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్, అతడి కుటుంబానికి సాయం కొనసాగుతోందని నిర్మాత బన్ని వాస్ తెలిపారు. త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రూపొందిన హారర్ థ్రిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ డిసెంబరు 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు బన్ని వాస్ సమాధానం ఇచ్చారు. 'తొక్కిసలాటలో గాయపడిన బాలుడికి అందుతున్న సాయం ప్రస్తుతం ఎలా ఉంది' అని అడగ్గా, ''దిల్‌రాజు సహా ఇతర పెద్దలు ఎప్పటికప్పుడు ఈ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. రెండు వైపుల నుంచి ఏ సమస్య వచ్చినా మాట్లాడుకుని ముందుకు వెళ్తున్నాం. బాధిత కుటుంబం సంతృప్తికరంగా ఉందా? లేదా? అంటే, అందుకు మేము కొన్ని మార్గదర్శకాలను ఫాలో అవుతున్నాం. ఏం చేయాలి? ఎలా చేయాలి? ఇచ్చిన ఫండ్ ఎక్కడ ఉంచాలి? దానిలో నుంచి ఆస్పత్రి ఖర్చులకు ఎంత వెళ్లాలి? వారి కుటుంబానికి నెలవారీ ఎంత వెళ్లాలనేది వ్యవస్థీకృతంగా నడుస్తోంది. అది సరిపోకపోవడం, దీనిపై ఇంకా ఏమైనా మాట్లాడాలంటే వాళ్ల పెద్ద మనుషులతో వచ్చి మాట్లాడవచ్చు. మావైపు నుంచి ఏవైనా దిద్దుకోవాలంటే అందుకు కూడా సిద్ధంగా ఉన్నాం. ఈ విషయాలన్నీ చర్చించడానికి మధ్యలో పెద్దలు ఉన్నారు. అన్నీ వాళ్లు చూసుకుంటారు. ఇంకా దానిపై మాట్లాడటానికి ఇది సరైన వేదిక కాదు'' అంటూ బన్ని వాస్ ముగించారు. టికెట్ ధరల పెంపు విషయంపైనా ఆయన మాట్లాడారు. 'టికెట్ ధరలో కేవలం 28శాతం మాత్రమే నిర్మాతకు అందుతోంది. సినిమా కాస్త బాగా ఆడి, డబ్బులు వస్తే, అందుకు 30శాతం ఇన్‌కమ్ ట్యాక్స్ కడుతున్నాం. రూ.600 టికెట్ ధర పెడితే మొత్తం నిర్మాతే తినేస్తున్నాడని అందరూ అనుకుంటున్నారు. టికెట్ మొత్తంలో ఎవరికి ఎంత వెళ్తుందనే మీడియా ప్రజలకి వెల్లడిస్తే బాగుంటుంది'' అని అభిప్రాయపడ్డారు.

*** ఐబొమ్మ రవి చేసింది కచ్చితంగా తప్పే: దామోదర్ ప్రసాద్**

సినీ పరిశ్రమపై ఎంతో మంది ఆధారపడి బతుకుతున్నారని, సినిమాలను పైరసీ చేయడం ద్వారా వారంతా నష్టపోతారని నిర్మాత కేఎల్ దామోదర్ ప్రసాద్ అన్నారు. ''సంవత్సరానికి 200 సినిమాలు వస్తాయి. దానిలో టికెట్ రేట్లు పెంచారంటూ మాట్లాడుతున్న సినిమాలు ఐదారు మించి ఉండవు. మిగిలిన సినిమాలు టికెట్ ధరలు పెరగవు. అయినా కూడా పైరసీ ఆగడం లేదు. ఐబొమ్మ రవిని ఒక హీరోగా క్రియేట్ చేయడం తప్పు. అతను చేసింది నేరం. ప్రజలు పైరసీ సినిమాలు చూడటం మానేయాలి. దొంగతనం చేయడం ఎంత తప్పో, దొంగ వస్తువులను కొనడం కూడా తప్పే. పరిస్థితులు త్వరలో మారతాయి. అందుకు అనుగుణంగా చట్టాలు వస్తాయి. సినిమా ఇండస్ట్రీని మనం కాపాడుకోవాలి. టికెట్ రేట్లు పెంచే విషయాన్ని ఛాంబర్ కూడా ప్రోత్సహించడం లేదు.



## నిర్మాత ఏవీఎం శరవణన్ కన్నుమూత

తమిళ చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ నిర్మాత, ఏవీఎం స్టూడియోస్ అధినేత శరవణన్(85) వృద్ధాప్య సమస్యలతో ఇవాళ ఉదయం కన్నుమూశారు. ఆయన ఏవీఎం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో 300లకు పైగా సినిమాలు నిర్మించాడు. తెలుగులో 'పున్నమి నాగు', 'సంసారం ఒక చదరంగం', 'బొమ్మ మాట బంగారు బాట', 'ఆ ఒక్కటీ అడక్కు', 'జెమిని', 'లీడర్' వంటి సినిమాలు రూపొందించారు. ఆయన మృతి పట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలియ జేస్తున్నారు. తమిళ సినిమా మార్గదర్శకులలో ఒకరిగా పిలిచే దర్శక నిర్మాత ఏవీ మెయప్పన్ కుమారుడు. పూర్తి పేరు శరవణన్ సూర్య మణి. ఏవీఎమ్ శరవణన్‌గా ప్రసిద్ధి చెందారు. శరవణన్ తండ్రి ఏవీ మెయప్పన్ 1945లో ఏవీఎం ప్రొడక్షన్స్ బ్యానర్‌ను స్థాపించాడు. ఈయన కుమారుడు ఎమ్ఎస్ గుహాన్ కూడా ప్రొడ్యూసర్ గా ఉన్నాడు. 'నామ్ ఇరువర్'(1947) ఈ సంస్థ నుంచి వచ్చిన ఫస్ట్ సినిమా కాగా.. తెలుగులో ఏవీఎమ్ వారు తీసిన మొదటి సినిమా జీవితం. లీడర్ మూవీతో దగ్గుబాటి రానాను హీరోగా పరిచయం చేశాడు. ఇదే ఆయన తెలుగులో నిర్మించిన చివరి సినిమా.

## అప్పుడే చెబుత



నటి రష్మిక, విజయ్ దేవరకొండ ఫిబ్రవరిలో పెళ్లి చేసుకోనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయమై నటి స్పందించింది. జరుగుతున్న ప్రచారాన్ని తాను ఖండించనని, అదే సమయంలో ఆ వార్తలను ధృవీకరించనని చెప్పింది. పెండ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో అప్పుడే మాట్లాడుతానని స్పష్టం చేసింది. తాను వ్యక్తిగత జీవితం గురించి బయటికి చెప్ప డానికి ఇష్టపడనన్న నటి.. పర్సనల్ లైఫ్‌ను చాలా సీరియస్‌గా తీసుకుంటానని మాత్రం వెల్లడించింది. ఇంట్లో ఉన్నప్పుడు వర్క్ గురించి మాట్లాడదట. అదే విధంగా బయటికి వచ్చినప్పుడు పర్సనల్ వర్క్ గురించి మాట్లాడదట. ప్రతి పనికి ఒక ప్రణాళిక వేసుకుంటానని చెప్పింది. ఇక సినిమాల విషయానికొస్తే ఒక్కోసారి అనుకున్నట్లు జరగదని తెలిపింది. తాను డబుల్ షిఫ్ట్‌లు చేసిన రోజులు చాలా ఉన్నాయంది. ఐదు సినిమాలు రిలీజై సక్సెస్ సాధించిన ఈ ఏడాది తనకు ఎంతో ఇష్టమని చెప్పింది.





## అఖండ-2.. ఇదేం సస్పెన్స్!

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో తెరకెక్కిన చిత్రం 'అఖండ2 . 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపి ఆచంట అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మించారు. భారీ అంచనాల మధ్య ఈ రోజు రాత్రి 9.30 గంటల ప్రీమియర్ షోస్ తో రిలీజ్ కు రెడీ అయింది. నైజాం ప్రాంతం బుకింగ్స్ ఇంకా ఓపెన్ కాలేదు. నిన్న సాయంత్రం 6 గంటలకు నైజాం ప్రీమియర్స్ బుకింగ్స్ ఓపెన్ చేస్తామని నిర్మాతలు ప్రకటించినా ఇంకా స్టార్ట్ అవలేదు. కారణం టికెట్ ధరలని తెలుస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా టికెట్ ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. కానీ అనుమతుల విషయంలో కాస్త జాప్యం జరుగుతోందని సమాచారం. ప్రీమియర్స్ కు మరికొన్ని గంటలు మాత్రమే ఉన్నాయి. ఇంకా బుకింగ్స్ ఓపెన్ చేయకపోవడంతో ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రభావం అఖండ 2 మొదటి రోజు వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందంటున్నారు సినీ పండితులు

## మాకే కాదు.. అమితాబ్‌కు కూడా అలానే జరిగింది

: రకుల్ ప్రీత్ సింగ్



ఇండస్ట్రీలో ఒడుదొడుకులు సహజమని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. తన భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆమె స్పందించారు. కంపెనీ మూసివేశారనే వార్తలను ఖండించారు. ఆ సమయంలో మీడియాలో వచ్చిన రూమర్స్ గురించి ప్రస్తావించారు. "క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి అలవాటు పడ్డారు. వాస్తవానికి, ఆ వార్తలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. నాకు నిజానిజాలు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండడమే మంచిది. సమయం వచ్చేవరకూ ప్రజలకు అసలు నిజమేమిటనేది తెలియదు. జాకీ భగ్నానీపై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నేను దగ్గర నుంచి చూశాను. కంపెనీ మూసేశారని రాశారు. అతడు నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు ఆదరణ సొంతం చేసుకోలేదన్నమాట వాస్తవమే. కానీ, కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా చాలా నష్టపోయాం. ఇండస్ట్రీలోని ప్రతి నిర్మాతకు అలా జరుగుతుంది. ఒకనొక సమయంలో అమితాబ్‌బచ్చన్‌కు కూడా ఇలానే జరిగింది. ఎదుగుతున్న సమయంలో ఇదంతా ఒక దశ" అని రకుల్ అన్నారు. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'బడే మియా.. ఛోటే మియా'. భారీ తారాగణంతో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ సినిమా నిర్మాత, రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ దివాలా తీశారంటూ గతంలో వార్తలు వచ్చాయి.

## నేను సానుభూతి కోసం పాకులాడట్లేదు

**: రాజ్ మాజీ భార్య శ్యామాలి**



తాను ఎవరి సానుభూతి కోసం పాకులాడటం లేదని దర్శకుడు రాజ్ నిడిమోరు మాజీ భార్య శ్యామాలి (ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. తాను ఎవరికీ ఇంటర్వ్యూలు ఇవ్వనని పేర్కొన్నారు. తన నుంచి బ్రేకింగ్ న్యూస్‌లు, ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలు ఆశించవద్దని అన్నారు. సమంత రాజ్ నిడిమోరు వివాహం చేసుకున్న తర్వాత అందరూ తనపై జాలి చూపిస్తున్నారని.. కానీ, తాను ఏ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ''నాపై ప్రేమాభిమానాలు చూపుతున్న అందరికీ కృతజ్ఞతలు. మీ అందరి ఆశీర్వాదాలు నాకు అందుతున్నాయి. కానీ, నేను ప్రస్తుతం ఎలాంటి విషయాల గురించి పట్టించుకునే పరిస్థితుల్లో లేను. ఎందుకంటే మా గురువు క్యాన్సర్ బారిన పడినట్లు ఇటీవల తెలిసింది. నేను ఆయన కోసం ప్రార్థిస్తున్నాను. నాకు ఎలాంటి పీఆర్ టీమ్ లేదు. నా సోషల్ మీడియా ఖాతాలను నేనే నిర్వహిస్తాను. నేను మా గురువు గురించి ఆలోచిస్తూ నిద్ర లేని రాత్రులు గడుపుతున్నా. ఆ కారణంగా మీ అందరికీ స్పందించలేను. నా బాధను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నా నుంచి ఎలాంటి బ్రేకింగ్ న్యూస్‌లు ఆశించకండి. మీడియా వారు నాపై సానుభూతి చూపాల్సిన అవసరం లేదు. అందరూ సంతోషంగా ఉండాలని నేనెప్పుడూ కోరుకుంటాను'' అని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications, D.No.5-25-53/1,3/12, Brodipet, Guntur-522002. Andha Pradesh. Fax: 040-24054446 Cell:9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2007/22515, Editor: Kesaram Penta Reddy